


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకోలేదని ఫించన్ నిలిపివేయటం తుగ్లక్ చర్య కాదా? బాపట్లలో పెన్షన్ ను ఇంటి నిర్మాణానికి ముడిపెడుతూ ప్రజలను వేధించటం దారుణం. ఆర్థిక కష్టాలతో ఇల్లు కట్టుకోలేక పోతున్న లబ్ధిదారులపై ఇలాగేనా వ్యవహరించేది. ప్రజలపై ఇలాంటి వేధింపులు, ఒత్తిళ్లు వెంటనే మానుకోవాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH




## యువగళం మైలురాళ్లు.. ప్రగతికి పునాది రాళ్లు

**- 400 కిలోమీటర్లు**

- **నరేంద్రకుంట వద్ద పీహెచ్ సీ ఏర్పాటుకు హామీ**
- **శిలాఫలకం ఆవిష్కరించిన నారా లోకేష్**

యువగళం పాదయాత్రలో ఒక్కో మైలురాయిని ప్రగతికి పునాదిరాయిగా నిలిచేలా నారా లోకేష్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. యువగళం 400 కి.మీ చేరుకున్నసందర్భంగా పాకాల మండలం నరేంద్రకుంట మజిలీలో ఆధునిక వసతులతో 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు శిలాఫలకం వేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నరేంద్రకుంటలో పీహెచ్ సీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇక్కడ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటైతే, నరేంద్రకుంట పరిసర ప్రాంత ప్రజల వైద్యం కోసం పడే వ్యయప్రయాసలు తగ్గుతాయి.

## 'పిల్లి' నోట 'దమ్ము' మాటా!

**పొత్తుల ఊహించుకొని రాద్ధాంతం**

**ఓటమి భయంతోనే అసహనం**

**పరదాల మాటున పర్యటనలు దేనికి సంకేతం?**

**అభివృద్ధి, సంక్షేమంలో దమ్ము చూపిన చంద్రబాబు**

**లోకేష్ సెల్ఫీ సవాళ్ళను స్వీకరించే దమ్ము ఎవరికుంది?**

కొన్ని సంవత్సరాల క్రితం విడుదలైన తెలుగు సినిమాలో ఒక సన్నివేశం వుంటుంది. ఒక హాస్యనటుడు ని ఉద్దేశించి నీ పేరేమిటి అని అడుగుతారు. నా పేరు ఎర్రోడు (ఎర్రని వాడు) అని చెబుతాడు. అదేమిటి నువ్వు నల్లగా వుంటావు కదా ఎర్రోడు అని పెట్టుకున్నావు ఏమిటి? అని అడుగుతాడు. అందుకే నన్ను ఎవడైనా ఎర్రోడు అని పిలవాల్సిందే అంటాడు. సిఎం జగన్ పదేపదే ' దమ్ము ' గురించి మాట్లాడటం సరిగ్గా ఈ సన్నివేశాన్ని గుర్తుకు తెస్తుంది. దమ్ముంటే ఒంటరిగా 175 స్థానాలకు పోటీ చేయాలని ప్రతిపక్షాలకు సవాల్ విసరటం సిఎం లో ప్రబలుతున్న అసహనాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. ప్రతిపక్షాలు ఒంటరిగా కాకుండా పొత్తులతో పోటీ చేస్తే ఎన్నికలలో తన పరాజయం తథ్యం అన్న విషయాన్ని సిఎం స్వయంగా అంగీకరించినట్టు భావించవచ్చు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులు అనేవి కేవలం బలం పెంచుకోటానికి మాత్రమే ఉద్దేశించినట్టు భావించ నక్కర్లేదు. 2019 ఎన్నికలలో బిజెపి కి సంపూర్ణ సంపూర్ణ మెజారిటీ వచ్చినప్పటికీ, సంకీర్ణం వైపే మొగ్గు చూపిన విషయం మరువకూడదు. పొత్తులు అనేవి ప్రజల అభిలాషలు ప్రతిబింబింప చేయటానికి ఒక సాధనంగా ఉపయోగపడతాయి. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందా? లేక పొత్తులు పెట్టుకుంటుందా అనేది అప్రస్తుతం. ఎన్నికల సమయంలో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా టిడిపి నిర్ణయం తీసుకుంటుంది. అది పూర్తిగా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం. ఎన్నికలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై టిడిపి పోరు సలుపుతోంది. ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నది. ప్రభుత్వ వ్యతిరేక పోరులో భావసారూప్యత, కలిగిన కొన్ని పార్టీలు టిడిపితో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. దానిని పొత్తులుగా ఊహించుకొని వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. టిడిపి పట్ల రెచ్చగొట్టే ధోరణులతో వ్యాఖ్యానాలు చేస్తూ గందరగోళానికి తెర తీయాలనేది వైసీపీ పన్నాగంగా కానవస్తోంది.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే జాతీయ రాజకీయాలలో మలుపుకు కారణమయింది. జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన చరిత్ర వుంది. ఏ పార్టీ అయినా పొత్తు పెట్టుకుంటే అది ఆ పార్టీ బలహీనతగా భావించనక్కర్లేదు. ప్రజాకంటకంగా వున్న పార్టీని గద్దె దింపి, దానిని ప్రజావిజయంగా చాటి చెప్పేందుకు పొత్తులు దోహద పడతాయి. ఆ ఉద్దేశంతోనే తెలుగుదేశం పలు సందర్భాలలో ఎన్నికల పొత్తులు కుదుర్చుకొని అద్భుత విజయాలను నమోదు చేసింది. వచ్చే ఎన్నికలలో పోటీకి టిడిపి శ్రేణులు సర్వ సన్నద్ధంగా వున్నాయి. గతంలో ఎన్నడూ లేనంత ఉత్సాహం, పట్టుదల టిడిపి శ్రేణుల్లో కానవస్తోంది. తెలంగాణ లోనూ టిడిపి పోటీకి సిద్ధమైంది. ఈ విధంగా రెండు తెలుగు రాష్ట్రాలలో టిడిపి దూసుకెళుతుండటం అధికార పార్టీలో కలకలం రేకెత్తింది. దీంతో సిఎం స్వయంగా రంగంలోకి దిగి ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ మైండ్ గేమ్ ప్రారంభించారు. తనకు మాత్రమే ' దమ్ము ' వున్నదని అర్థం వచ్చే రీతిలో సిఎం మాట్లాడటం సినిమాలో సన్నివేశాన్ని తలపిస్తోంది. తెలంగాణ ఎన్నికలలోనూ వైసీపీ ఇదే దమ్ము చూపిస్తుందా? అనేదానిపైనా సిఎం వివరణ ఇస్తే బాగుండేది. ప్రజల మధ్యకు వెళ్ళే సమయంలో పరదాలు కట్టుకోవటం, అక్కడి విపక్షాల నాయకులను

IIలో



'దమ్ము' కు రూపం వుంటే ఇలాగుంటుంది




ఈ నాలుగేళ్లలో మారంది
ఇప్పుడు మారిపోద్దా, చెట్టు సరికించి
మాతో పాపపు పనులు చేయిస్తున్నారు కదరా నాయనా!

## ప్రతి ఏటా జాబ్ నోటిఫికేషన్‌లు

**- యువతకు నారా లోకేష్ హామీ**



- వందరోజుల్లోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తెస్తాం
- స్వయం ఉపాధికి పెద్దపీట
- కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ ప్రక్షాళన
- టిడిపి కార్యాచరణపై యువతకు వివరించిన లోకేష్
- ఇర్రంగారిపల్లెలో యువతతో ముఖాముఖి

చంద్రబాబు పాలనలో జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉన్న ఆంధ్రప్రదేశ్ జగన్ పాలనలో గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిపోయింది అని తెలుగుదేశం పార్టీ

IIIలో

చైతన్యరథం

# మైక్ లాక్కోగలరు కానీ... నా గొంతు నొక్కలేరు!

జగన్ రెడ్డీ... జి.ఓ-1 నీకు వర్తించదా?
అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
పాకాలలో యువనేత నారా లోకేష్







చంద్రగిరి నియోజకవర్గం పాకాల గ్రామంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... జగన్ పాదయాత్రకు చంద్రబాబు నాయుడు అన్ని అనుమతులిచ్చారు, కానీ జగన్ నాకు భయపడి మైక్ లాక్కున్నారు. నా మైక్ లాక్కోగలరేమో కానీ నా గొంతు నొక్క లేరు, నాకు ఈ గొంతు ఇచ్చింది ఎన్టీఆర్. నా గొంతులో ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాడుతా పాదయాత్ర ప్రారంభమైన నాటి నుంచి నాపై 4 కేసులు పెట్టారు. నా వాహనాలు సీజ్ చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేది లేదు. ప్రజల కోసం దేనికైనా సిద్ధం. యువగళం పాదయాత్రను



అడ్డుకోవాలన్న కుట్రతోనే జీవో నెం. 1 తెచ్చారు జగన్ పాదయాత్రలో 9 మంది చనిపోయారు. కానీ నాడు చంద్రబు నాయుడు జీవో 1 తీసుకురాలేదు. వైసీపీ పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరు. రైతులకు



గిట్టుబాటు ధర లేదు. ఉద్యోగులకు జీతాలు లేవు. యువతకు ఉద్యోగాలు లేవు. పోలీసు సోదరులకు సరెండర్ లీవ్ లు. టీఏలు. డీఏలు లేవు.
45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ఫించన్.
యువతకు 2.30 లక్షల ఉద్యోగాలిస్తానన్న జగన్



హామీలపై ప్రశ్నిస్తే నేటికీ సమాధానం చెప్పలేదంటే మౌనమే అర్ధంగీకారమా? జగన్ ఇచ్చిన హామీలపై నేను



మాట్లాడితే నాపై కేసులు పెడతారా? ఎంత మందిపై కేసులు పెడతారు? మీపై అక్రమ కేసులు పెడితే చెప్పండి



మిమ్మల్ని కాపాడేందుకు స్వయంగా నేనే వస్తా.బ్రదర్ జగన్ భయం మా బయోడేటాలో లేదు . చంద్రబాబు గారు ఒప్పుకోకపోయినా సరే నేను మాత్రం వైసీపీ నేతల



ఆరాచకాలకు వడ్డీతో సహా చెల్లిస్తా. చెవిరెడ్డి గారు రెండు సార్లు గెలిపించిన చంద్రగిరి ప్రజలకు స్వీట్ బాక్స్, చీర తప్ప ఇంకేమిచ్చారు?
10 ఏళ్ల నుంచి చంద్రగిరి ప్రజల జీవితాల్లో ఏమైనా



మార్పు వచ్చిందా? 10 ఏళ్లలో చెవిరెడ్డి గారు ఒక పరిశ్రమ అయినా తెచ్చారా? యువతకు ఉద్యోగాలిచ్చారా? ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా? పులివర్తి నానిని ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించే భాధ్యత నేను తీసుకుంటా. చెవిరెడ్డి రూ. 1000 కోట్లు దొబ్బేసి మళ్లీ చీర. స్వీట్ బాక్స్ తీసుకొని వస్తాడు. చంద్రగిరి ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని యువనేత పేర్కొన్నారు.







ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

## రాష్ట్రంలో నడుస్తున్న గంజాయి మాఫియాపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం సెక్రటరీ అజయ్ భల్లా, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో డైరక్టర్ జనరల్‌లకు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఫిర్యాదు

సర్,

- ఇటీవల కాలంలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారిపోయింది.
- పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారికి గంజాయి దొరుకుతోంది
- గంజాయి మహమ్మారి పిల్లలు చదువుకునే స్కూళ్లలోకి కూడా ప్రవేశించింది.
- గంజాయితో పిల్లల జీవితాలు ఛిద్రమైపోతున్నాయి
- వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గంజాయి మత్తులో పిల్లలు జోగుతున్నారు.
- దీనికి కారణం గంజాయి మాఫియాలో వైసీపీ నాయకులు కూడా భాగస్వాములు కావడమే.
- డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డీ.ఆర్.ఐ) విడుదల చేసిన 2021-22 స్మగ్లింగ్ ఇన్ ఇండియా రిపోర్టు ప్రకారం డగ్స్ లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానల్లో ఉంది.
- 2021-22 లో కేవలం ఆంధ్రప్రదేశ్ లో 18,267.84 కేజీల నార్కోటిక్స్ సీజ్ చేశారు.
- కందుకూరు, అనకాపల్లి ప్రాంతాలలోని స్కూలు పిల్లలు కూడా గంజాయి, డ్రగ్స్‌కి బానిసలయ్యారు.
- గంజాయి, డ్రగ్స్ కారణంగా రాష్ట్రంలో నేరాలు సైతం విపరీతంగా పెరిగాయి
- నా యువగళం పాదయాత్రలో అనేకమంది తల్లిదండ్రులు గంజాయి, డ్రగ్స్ కారణంగా తమ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని అనేక ఫిర్యాదులు ఇచ్చారు.
- పవిత్ర తిరుమల శ్రీవారి కొండపైకి కూడా గంజాయి, డ్రగ్స్ సరఫరా అవుతున్నాయి.
- గంజాయి, డ్రగ్స్ దందాల్లో సంపాదించిన వేలాది కోట్లను హవాలా మార్గాల్లో విదేశాలకు పంపి తిరిగి రాష్ట్రంలోకి తీసుకొస్తున్నారు.
- ఈ నగదును వైసీపీ తమ రాజకీయాల కోసం వాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- ఈ నేపథ్యంలో విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్ దందాలపై సమగ్ర విచారణ చేయించండి.
- గంజాయి, డ్రగ్స్ ను సరఫరా చేస్తూ యువత, పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి.
- రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నివారించే బాధ్యత ప్రభుత్వ అధికారులకు అప్పగించి రాష్ట్ర యువత భవిష్యత్తును కాపాడాలి.

**వార్తా కథనాలు జతపరచబడినది**

(NARA LOKESH)

# 'పిల్లి' నోట 'దమ్ము' మాటా!

(మొదటిపేజి తరువాయి)

ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధం వంటివి చేయటం వంటివి 'దమ్ము' అన్న పదానికి మరో అర్థాన్ని ఇస్తాయా? అన్నది అధికారపార్టీ నాయకులే చెప్పాలి.

**దమ్ము అంటే చంద్రబాబుదే!**

ప్రస్తుత పరిస్థితుల్లో ' దమ్ము ' అన్న పదం చంద్రబాబుకి అతికినట్టు సరిపోతుంది. అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నా వెరవకుండా 7పదుల పైబడిన వయసులోనూ అలుపెరగకుండా ప్రజల మధ్య తిరుగుతున్న చంద్రబాబు దమ్ము కు ప్రతిరూపం. అధికార బలంతో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నా, వెనుకంజ వేయకుండా వారిని కాపాడుకుంటాయి వారి ముందు రొమ్ము విరుచుకు నిలబడిన చంద్రబాబు ను మించిన ధీరుడు ఎవరున్నారు? ప్రత్యర్థుల అడ్డాల్లోనే వారిని ఖబడ్దార్ అంటూ హెచ్చరిస్తున్న ధైర్యం చంద్రబాబు సొంతం.

చంద్రబాబు 'దమ్ము' అమరావతి నిర్మాణానికి జరిపిన భూ సమీకరణ లో కనిపిస్తుంది. రెవెన్యూ లోటు వున్నప్పటికీ, ప్రజలకు నొప్పి తెలియకుండా, పన్నుల భారం, చార్జీల పెంపు లేకుండా సంక్షేమం, అభివృద్ధి జరిపిన తీరులో చంద్రబాబు దమ్ము గోచరిస్తుంది. యువగళం పాదయాత్రలో అడుగడుగునా సృష్టిస్తున్న ఆటంకాలను అధిగమిస్తూ ప్రజలకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్న లోకేష్ కు వున్న దమ్ము అందరికీ తెలిసిందే. తాను తెచ్చిన కంపెనీల ముందు నిల్చొని సెల్ఫీలు దిగుతున్న లోకేష్ విసురుతున్న సవాళ్లు స్వీకరించటానికి అధికార పార్టీ లో ఎవరూ ముందుకు రావడం లేదు. అదే అసలు సిసలైన దమ్ము అంటే.



శాసనమండలి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ బుధవారం తిరుపతిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పర్చూరు మండలంలో మండల అధ్యక్షులు శంషుద్దీన్ అధ్యక్షతన బుధవారం క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు భీమనేని వందనాదేవి తదితరులు.



శాసనమండలి రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్ గోపాలరెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బద్వేల్ నియోజకవర్గం టిడిపి నాయకుడు రితేష్ రెడ్డి తదితరులు.




శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మతుకుమిల్లి భరత్ తదితరులు.

## ముఖ్య గమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింద మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించటం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, పై భాగంలో మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. వార్తలు పంపాల్సిన మెయిల్ ఐడి

**crnews.tdp@gmail.com**



# ప్రతి ఏటా జాబ్ నోటిఫికేషన్‌లు

(మొదటిపేజి తరువాయి)

జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం ఇర్రంగారిపల్లే లో బుధవారం యువతీయువకులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువతీయువకులు అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానం చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. రాసిపెట్టుకోండి ఇది నా హామీ అని లోకేష్ వెల్లడించారు. స్వయం ఉపాధి కి పెద్ద పీట వేస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి బీసీ. ఎస్సీ. ఎస్టీ యువతకు ప్రత్యేకంగా కేటాయిస్తాం. కేజీ నుండి పీజీ వరకూ సిలబస్‌ని ప్రక్షాళన చేస్తాం. విద్యార్థులను జాబ్ రెడీ యూత్‌గా తీర్చిదిద్దుతాం. కేజీ నుండి పీజీ వరకూ ప్రత్యేక పాఠ్యాంశాలు పెడతాం. మహిళలు పడే కష్టాలు, వారి గొప్పతనం, విలువ తెలిసేలా విద్యార్థి దశ నుండే తెలిసి మహిళల్ని గౌరవించే విధంగా తీర్చిదిద్దుతాం. అని లోకేష్ అధికారంలోకి రాగానే టిడిపి చేపట్టనున్న కార్యాచరణ గురించి వివరించారు.

**యువతి,యువకులతో ముఖాముఖి ఈ క్రింది విధంగా సాగింది**

**అనిషా (బీటెక్ విద్యార్థిని):** రాష్ట్రం నుండి కంపెనీలు వెళ్లిపోతున్నాయి. తిరిగి ఏపికి రావడానికి ఎం చర్యలు తీసుకుంటారు.

**లోకేష్:** చంద్రబాబు గారికి ఒక ట్రాక్ రికార్డ్ ఉంది. చంద్రబాబు గారు అంటే ఒక బ్రాండ్. జగన్ అంటే జైలు. లక్ష కోట్లు ప్రజా ధనం దొబ్బి జైలుకి వెళ్లినవాడిని చూసి పెట్టుబడులు ఎవరు పెడతారు. జగన్ పాలన పోయి టిడిపి వచ్చిన 100 రోజుల్లో పరిశ్రమలు ఏపికి క్యూ కడతాయి. రాష్ట్రానికి జగరోనా వైరస్ పట్టింది. దానికి వ్యాక్సిన్ చంద్రబాబు. కేజీ టూ పీజీ సిలబస్ ప్రక్షాళన చేస్తాం. చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం.

**మోహన్ (దళిత విద్యార్థి):** దళితులు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎటువంటి సహకారం అందిస్తారు.

**లోకేష్:** జగన్ యువత ను మోసం చేశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తా అన్నారు ఇవ్వలేదు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం అన్నారు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ప్రతి ఏడాది 6500 పోలీసు ఉద్యోగాలు ఇస్తాం అని జగన్ మోసం చేశారు. డిఎస్సీ ఏర్పాటు చేస్తాం అని మోసం చేశారు. టిడిపి హయాంలో 6లక్షల ఉద్యోగాలు వచ్చాయి అని వైసిపి ప్రభుత్వమే మండలిలో ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. టిడిపి హయాంలో 2 సార్లు డిఎస్సీ ఏర్పాటు చేసి 32 వేల ఉద్యోగాలు ఇచ్చాం. స్వయం ఉపాధి కి టిడిపి హయాంలో ప్రోత్సాహం ఇచ్చాం. వైసిపి పాలనలో స్వయం ఉపాధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి బీసీ. ఎస్సీ. ఎస్టీ లకు ప్రత్యేకంగా భూములు కేటాయించి పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహిస్తాం.

**సరోజ (విద్యార్థిని):** ఫీజు రీయింబర్స్మెంట్ రావడం లేదు. బస్సు చార్జీలు విపరీతంగా పెంచేశారు.

**లోకేష్:** టిడిపి హయాంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఉండేది. డైరెక్ట్ గా కాలేజీలకు డబ్బు చెల్లించే వాళ్ళం. జగన్ వచ్చి ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తేసి జగన్ పాలన లో విద్య దీవెన , వసతి దీవెన పథకాలు తీసుకొచ్చారు. ఈ రెండు పథకాలు పనికిమాలిన పథకాలు. డబ్బులు పడక విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. హాల్ టికెట్ కావాలన్నా ఇబ్బంది పడే పరిస్థితి. ఫీజు కట్టాలి అంటూ కాలేజీల ఒత్తిడి. పరీక్షలు రాయాలి అంటే ముందు ఫీజు కట్టాలి అంటూ ఒత్తిడి చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తీసుకొస్తాం. ఆర్టీసి బస్సు చార్జీలు తగ్గించడంతో పాటు ఇంజనీరింగ్ తో సహా ఉన్నత విద్య చదివే అందరికీ ఉచితంగా బస్సు పాస్‌లు అందిస్తాం. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎత్తేసిన దుర్మార్గుడు జగన్. ఒక సైకో ముఖ్యమంత్రి అయ్యాడు. రాత్రి ఆత్మలతో మాట్లాడతాడు. ఉదయం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేస్తాడు. విదేశీ విద్య పథకం రద్దు చేసాడు. మనకి కోడి గుడ్డు మంత్రి ఉన్నాడు. ఆయన పరిశ్రమల శాఖ మంత్రి కాదు. పరిశ్రమలు తీసుకురావడం చేతగాక కోడి గుడ్డు కథలు చెబుతున్నాడు. కడప స్టీల్ ఫ్యాక్టరీ కి రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఘనత జగన్ కే దక్కింది. ఇన్వెస్ట్మెంట్ సమిట్ పేరుతో మరో మోసానికి తెరలేపింది జగన్ ప్రభుత్వం. గతంలో టిడిపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో మళ్ళీ ఒప్పందాలు చేసుకోవడానికి జగన్ ప్రభుత్వం నానా తంటాలు పడుతుంది. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించింది చంద్రబాబు గారు. అనంతపురంకి కియా ఆటో మొబైల్ కంపెనీలు తీసుకొచ్చింది చంద్రబాబు గారు. తిరుపతికి ఫాక్స్ కాన్. సెల్ కాన్ ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చింది టిడిపి. విశాఖకి కాండ్యుయేంట్ లాంటి ఐటి కంపెనీలు తెచ్చింది టిడిపి. అదాని డేటా సెంటర్ తీసుకురావడానికి ఒప్పందం చేసుకోవడంతో పాటు భూమి కేటాయించింది టిడిపి. వైసిపి వచ్చిన తరువాత ఆ కంపెనీ ఏర్పాటు ముందుకు సాగలేదు.

**జీవన్:** రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేస్తుంది. మీరు గెలిస్తే అప్పు ఎలా తీరుస్తారు?

**లోకేష్:** జగన్ పాలన లో మొత్తం అప్పు 12 లక్షల కోట్లు దాటబోతుంది. వచ్చే ఆదాయం వడ్డీ కట్టడానికి సరిపోని పరిస్థితి రాబోతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇలాంటి సంక్షోభం వచ్చినప్పుడు రాష్ట్రాన్ని కాపాడిన ఘనత చంద్రబాబు గారికే దక్కింది. మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని రీబిల్డ్ చేస్తాం. ఆదాయం సృష్టించి రాష్ట్రాన్ని గాడిన పెట్టే సత్తా ఒక్క చంద్రబాబు గారికే ఉంది. మౌలిక వసతుల కల్పన పై పెట్టుబడి పెడితే రాష్ట్రం తిరిగి పుంజుకుంటుంది.

**గోపి:** క్రీడలకు ఎటువంటి ప్రోత్సాహం ఇస్తారు ?

**లోకేష్:** స్పోర్ట్స్ అంటే జగన్ కి పబ్జీ మాత్రమే తెలుసు. పుల్లెల గోపీచంద్ లాంటి ఎంతో మందిని ప్రోత్సహించింది టిడిపి. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించింది టిడిపి ప్రభుత్వం. చిత్తూరు కేంద్రంగా స్పోర్ట్స్ యునివర్సిటీ ఏర్పాటు చేస్తాం. నేషనల్ గేమ్స్‌కి వెళ్ళడానికి కనీసం కిట్స్ ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది.

**సుధీర్:** యువత ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఆపడానికి మీరు ఎం చేస్తారు.

**లోకేష్:** గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా అని గూగుల్ లో కొడితే ఏపి అని వస్తుంది. చంద్రబాబు గారు పాలన జాబ్స్ క్యాపిటల్‌గా ఉన్న ఏపి జగన్ పాలనలో గంజాయి క్యాపిటల్‌గా మారింది. గంజాయి వలన ఎంతో మంది ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చంద్రగిరిలో పదో తరగతి చదివే పిల్లలతో గంజాయి అమ్మిస్తున్నారు వైసిపి నాయకులు. ఆత్మహత్యలు తగ్గించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. మెంటల్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేసి ఒత్తిడి తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం. యువత కు నేను ఇచ్చే పిలుపు సే నో టూ డ్రగ్స్. రాష్ట్రంలో గంజాయిని నియంత్రించాలని ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయబోతున్నాను.

**చక్రి:** స్టార్ అప్ కంపెనీలకు ఎటువంటి సహకారం అందిస్తారు?

**లోకేష్:** స్టార్ అప్ కంపెనీలకు పెద్ద ఎత్తున సహకారం అందించింది టిడిపి ప్రభుత్వం. విశాఖలో మిలీనియం టవర్స్ నిర్మించి ప్లగ్ అండ్ ప్లే విధానం ద్వారా స్టార్ట్ అప్ కంపెనీలను ప్రోత్సహించాం. రాయితీలు ఇచ్చాం. ఇప్పుడు చేపల షాపులు, మటన్ షాపులు పెట్టడం జగన్ గొప్పగా ప్రచారం చేస్తున్నారు. పవిత్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు ఉండటం లేదు. ఆధునిక వసతులతో ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తాం. జగన్ పాలనలో కనీసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవు. 108 రాదు. మంగళగిరిలో ఎన్టీఆర్ సంజీవని అనే కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్యం అందించి హెల్త్ ప్రొఫైల్ స్టడీ చేస్తున్నాం. ఆహారపు అలవాట్లు, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం వలన ఎన్నో జబ్బులకు దూరంగా ఉండొచ్చు. అలాంటి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.

**శ్రీధర్:** రాయలసీమ యువత కు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన అమర్ రాజా తెలంగాణ కి వెళ్ళిపోయింది. దీని పై మీ అభిప్రాయం ఎంటి?

**లోకేష్:** రాయలసీమ బిడ్డ అని జగన్ కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకున్నారు. కానీ ఆయన రాయలసీమ కు పట్టిన శని. రాష్ట్రంలోనే అత్యధిక ట్యాక్స్ కట్టే సంస్థ అమర్ రాజా. ఎంపి జయదేవ్ ని పార్టీ మారమని వైసిపి ఒత్తిడి చేసింది. దానికి ఆయన ఒప్పుకోలేదు అందుకే కక్ష కట్టి వేధించారు. అందుకే అమర్ రాజా తెలంగాణకి వెళ్ళిపోయింది. 20 వేల మంది రాయలసీమ యువత ఉద్యోగాలు కోల్పోయారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు అంబానీని ఒప్పించి తిరుపతిలో సెల్ ఫోన్ తయారీ కంపెనీ ఏర్పాటుకు ఒప్పించాను. భూములు కేటాయించాను ఆ భూములు వైసిపి ప్రభుత్వం వెనక్కి లాక్కొని రిలయన్స్ ని తరిమేశారు. దీని వలన 50 వేల మంది యువతీ. యువకులు ఉద్యోగాలు కోల్పోయారు. జగన్ బెదిరింపుల వలన 10 లక్షల ఉద్యోగాలు కోల్పోయాం.

**ధనుంజయ్ రెడ్డి:** పాడి పరిశ్రమ, వ్యవసాయంలో కూడా యువతను ప్రోత్సహించాలి. విత్తనం నుండి ఎరువులు, పురుగుల మందులు వరకూ అన్ని పెరిగిపోయాయి. ఇప్పుడు కనీసం మద్దతు ధర లేదు.

**లోకేష్:** వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించాలి. గిట్టుబాటు ధర కల్పించాలి. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. రాయలసీమ నీటి పారుదల రంగం పై చంద్రబాబు గారు ఖర్చు చేసిన దాంట్లో 10 శాతం కూడా జగన్ ఖర్చు చెయ్యలేదు. డ్రిప్ ఇరిగేషన్ ను జగన్ చంపేశాడు. కనీసం పండించిన పంటకు గిట్టుబాటుధర లేదు. మామిడి, చెరుకు రైతులకు అదనంగా రేటు ఇచ్చి గిట్టుబాటు ధర కల్పించింది టిడిపి. పాడి పరిశ్రమను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. యువతను వ్యవసాయం, పాడి పరిశ్రమ వైపు కూడా ప్రోత్సహిస్తాం.

**రాంజీ:** యువత రాజకీయాల్లోకి రావాలా? వద్దా?

**లోకేష్:** మార్పు కావాలని ఇంట్లో కూర్చుంటే రాదు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రశ్నించాలి. కష్టపడి ప్రజల మనస్సు గెలుచుకోవాలి. ప్రజల సమస్యల పట్ల పోరాటం చెయ్యాలి. వచ్చే ఎన్నికల్లో టిడిపి యువతకి 40 శాతం సీట్లు యువతకు ఇస్తుంది. నా పాదయాత్ర పేరే యువగళం. ప్రతి రోజూ ఆంధ్రా ఎడిషన్ పేపర్లు చూస్తే గంజాయి పట్టుకున్నారు, మహిళలపై అత్యాచారాలు వార్తలే చూస్తున్నాం. ఇతర రాష్ట్రాల పేపర్ ఎడిషన్లు చూస్తే రోజుకో పరిశ్రమ వచ్చింది. ఇన్ని ఉద్యోగాలు కల్పించాం అనే వార్తలు వస్తున్నాయి.

**కీర్తి:** మహిళలకు రాష్ట్రంలో భద్రత లేదు. టిడిపి వస్తే భద్రత కు భరోసా ఇస్తారా?

**లోకేష్:** జగన్ పాలనలో అత్యాచారాలు పెరిగిపోయాయి. గంజాయి ప్రభావంతో దారుణాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి ఇంటి దగ్గర గంజాయి మత్తులో రాజు అనే వ్యక్తి దళిత యువతి రాణిని కిరాతకంగా చంపాడు. తిరుమలలో గంజాయి దొరుకుతుంది అంటే ఎంత దారుణ పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిడిపి అధికారంలోకి వచ్చాక మహిళల వైపు చూసిన వారి తోలు తీస్తాం. కేజీ నుండి పీజీ వరకూ ప్రత్యేక పాఠ్యాంశాలు పెడతాం. మహిళలు పడే కష్టాలు, వారి గొప్పతనం, విలువ తెలిసేలా విద్యార్థి దశ నుండే తెలిసి మహిళల్ని గౌరవించే విధంగా తీర్చిదిద్దుతాం. నా తల్లిని అసెంబ్లీలో వైసిపి శాసనసభ్యులు అవమానిస్తుంటే సిఎం జగన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మంత్రులు చేతులకు గాజులు వేసుకున్నావా? చీర, గాజులు పంపిస్తా అని మాట్లాడటం. చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి అంటూ పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడటం వలనే రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయి.

# ఆర్యవైశ్యులపై జగన్‌కు అక్కసు : డూండీ రాకేశ్



ఆర్యవైశ్యులంటే జగన్ కు లెక్కలేదు. రోశయ్య తనను ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకున్నాడన్న అక్కసుతోనే జగన్ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని హింసిస్తున్నాడని టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్రఅధ్యక్షులు డూండీ రాకేశ్ అన్నారు. సుబ్బారావుగుప్తాకు ఏం జరిగినా డీజీపీ, ముఖ్యమంత్రి, బాలినేని శ్రీనివాసరెడ్డే బాధ్యులు. "యువగళం పాదయాత్ర 400రోజులకు చేరింది. లోకేశ్ అడుగులో అడుగువేసుకుంటూ, ప్రజల సమస్యలు వారిబాధలు కష్టసుఖాలు తెలుసుకునే పనిలో ఉంటే, పోలీసులు ప్రభుత్వా ధికారులు వారిపనిలో వారున్నారు. లోకేశ్ పై నమోదైన 12కేసుల్లో 9కేసులు పోలీసులు పెట్టినవే. వారే ఆయాకేసుల్లో ఫిర్యాదుదారులు. ఒక కేసు వీఆర్వో పెట్టింది. 30రోజుల్లో లోకేశ్ పాదయాత్రను అడ్డుకున్నవారిపై ఎక్కడా ఒక్కచిన్నకేసు కూడా నమోదుకాలేదు. రాష్ట్రంలో గంజాయి వ్యాప్తి, విక్రయాలు ఎక్కువయ్యాయి. జగన్ తన సంపాదనకోసం రాష్ట్రాన్ని గంజా యి, మాదకద్రవ్యాల హబ్ గా మార్చాడు. సుబ్బారావుగుప్తాపై ముఖ్యమంత్రికి ఎందుకంత కక్ష? ఒంగోలుకు చెందిన వైసీపీనేత సుబ్బారావుగుప్తాపై ప్రభుత్వం గంజాయి కేసుపెట్టింది. గతం లో సుబ్బారావుగుప్తా మంత్రిగా ఉన్న బాలినేని సమక్షంలో ప్రభుత్వంలోని వారు ప్రతిపక్షనేత ల్ని ఇష్టానుసారం బూతులుతిడుతున్నారని, ఆ ప్రభావం అధికారపార్టీపై కూడా పడుతుంద ని హితవుచెప్పాడు. దానికి ఆక్రోశించిన బాలినేని శ్రీనివాసరెడ్డి, గంటూరులో ఉన్న సుబ్బారా వుగుప్తాని తన అనుచరులు సుభాని మరికొందరితో చావగొట్టించాడు. ఆ దృశ్యాలు సామా జిక మాధ్యమాల్లో కూడా విపరీతంగా వైరల్ అయ్యాయి. ఆనాడు ఆర్యవైశ్య కోటాలో మంత్రిగా ఉన్నవెల్లంపల్లి శ్రీనివాస్ సుబ్బారావుగుప్తాకు న్యాయంచేస్తామని హామీఇచ్చి, ఆ వ్యవహారా న్ని సద్దుమణిగేలాచేశాడు. అదలాఉంటే ఇప్పుడు సుభానిఅనే వ్యక్తి ఈమధ్యన ఒంగోలులో ని యువతుల హాస్టల్ వద్దకు వెళ్లి నానాయాగీచేశాడు. సుభాని తీరని సుబ్బారావు గుప్తా ఖండించాడని అప్పటికప్పుడు పోలీసుల అతని బండిలో గంజాయిదొరికిందని చెప్పి అతన్ని అరెస్ట్ చేశారు. నిజంగా రాష్ట్రంలో గంజాయి అమ్మేవాళ్లలో ఈముఖ్యమంత్రి, పోలీసులు ఇంత వరకు ఒక్కరిని పట్టుకున్నదాఖలాలు లేవు. కేవలం ఆర్యవైశ్యుడైన సుబ్బారావుగుప్తాపైనే ముఖ్యమంత్రికి, వైసీపీనేతలకు ఎందుకంత కక్ష అని ప్రశ్నిస్తున్నాం. నాలుగేళ్లపాలనలో జగన్ ఆర్యవైశ్యులకు చేసింది శూన్యం. అధికారపార్టీలోని ఆర్యవైశ్యుల్ని కూడా జగన్, వైసీపీనేతలు హింసిస్తున్నారు. జగన్ తన నాలుగేళ్లపాలనలో ఒక్కఆర్యవైశ్యుడికి కూడా న్యాయం చేసిందిలేదు. టీడీపీనుం చి వైసీపీలోకి లాక్కున్న ఆర్యవైశ్యులుగానీ, అధికారపార్టీలో ఎప్పటినుంచో ఉన్నవారికి గానీ ఈ ముఖ్యమంత్రి ఆవగింజంత న్యాయమైనా చేశాడా? జగన్ ముఖ్యమంత్రి అయినప్పటినుం చీ ఇప్పటివరకు రాష్ట్రంలో 37మంది ఆర్యవైశ్యులపై దాడిజరిగింది. దానికి సంబంధించి ఆధా రాలతో సహా బహిరంగంగా చర్చించడానికి తాముసిద్ధం. ముఖ్యమంత్రి తన చెంచాలను పంప కుండా తాను చర్చకు రాగలడా? వైసీపీలోఉన్న 8మంది ఆర్యవైశ్యనేతలపై సొంతపార్టీ వారే దాడులకు పాల్పడింది నిజంకాదా? మంత్రి ఆదిమూలపు సురేశ్ ఒక భూవివాదంలో తనకు అడ్డుగా ఉన్న ఆర్యవైశ్యనేతను చంపించింది వాస్తవంకాదా అని జగన్ ను ప్రశ్నిస్తున్నాం. చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యులకోసం కార్పొరేషన్ ఏర్పాటుచేస్తే, జగన్ దాన్ని మూసే శాడు. అటు చిత్తూరు నుంచి, ఇటు విశాఖవరకు ఆర్యవైశ్యులే లక్ష్యంగా అధికార పార్టీనేతలు ఎందుకు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## రేపు టిడిపి జోన్-3 సమావేశం



టీడీపీ జోన్-3 (విజయ వాడ, మచిలీపట్నం, గుంటూరు, నరసరావు పేట,బాపట్ల పార్లమెంట్లు - మొత్తం 35 నియోజక వర్గాలు) సమావేశం- మంగళగిరి హైవే పక్కన గల సికె కన్వెన్షన్ (జాతీయ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పక్కన గల)లో ఈనెల 3వ తేది, శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరుగుతుందని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం లో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఇంకా తదితర నాయకులు పాల్గొంటారు. ఆర్ టి ఎస్ ట్రైనింగ్, ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార మిత్ర వీటన్నిటి మీద చర్చ చేయడం జరుగుతుంది. అలాగే ఈ ఐదు జిల్లాల్లో ఇప్పటివరకు వారు చేసిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై చర్చ కూడా జరుగుతుంది. జోన్-3 పరిధిలోని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో వున్న 35 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని సుమారు మూడు వేల మంది పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు సమావేశానికి హాజరవుతారు. జోన్ 3 పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు సమావేశానికి తప్పక హాజరు కావాలని చెప్పారు. రాబోయే ఎన్నికలకు ఎలా సమాయత్తం కావాలనే అంశంపై చంద్రబాబు ఈ సమావేశం లో దిశా నిర్దేశం చేస్తారని వివరించారు.

## రాజంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష



ఈరోజు రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పరిశీలుకులుగా నియమించిన ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధా కృష్ణయ్య (చంటి),స్థానిక టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి వైసిపి నేతల చేరికలు



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం పట్టణ పరిధిలో గల పొనుగుటి వలస 1.2 వార్డులకు చెందిన ఎందవ. ఆనంద్.వావిలపల్లి.జగన్. సీహెచ్ .రమణ.కురిమిల్లి.రాజబాబు తదితర వైసీపీ పార్టీకి చెందిన 70 మంది కుటుంబ సభ్యులను తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి సాశపు.రమేష్ కుమార్ సమక్షంలో వైసీపీ ను వీడి తెదేపాలోకి చేరారు.వీరిని తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి కోండ్రు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేటాయించిన కేంద్రం నిధులను దారిని మళ్లించడం తో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందని.ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం కోండ్రు వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని విమర్శలు ఘుప్పించారు. ఆంధ్రప్రదేశ్ ను సంక్షోభ పరిస్థితిలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టిందన్నారు.అడ్డగోలుగా నిత్యావసర ధరలు.ఇసుకమాఫియా.రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని.నిలకడ లేని పాలనను వైసీపీ ప్రభుత్వం చేస్తుందని కోండ్రు మురళీమోహన్ సీఎం పై మండిపడ్డారు.భవిష్యత్తుకు బంగారు బాట వేయాలంటే మళ్లీ అధికారంలోకి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోండ్రు అన్నారు.ఈ కార్యక్రమంలో రాజాం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



> రాష్ట్ర రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని భావితరాల భవిష్యత్ కోసం పట్టభద్రులందరూ ఆలోచించి మీ యొక్క ఓటు హక్కు తప్పకుండా సద్వినియోగపరుచుకోవాలి.
>
> - కొండ్రు మురళి ,మాజీ మంత్రి



# చోడవరంలో ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశం

చోడవరం నియోజకవర్గం, చోడవరం లో నియోజకవర్గ ఇంచార్జి బత్తుల తాతయ్య బాబు అద్యక్షతన జరిగిన పట్టభద్రుల యం ఎల్ సి ఎన్నికల సమావేశంలో పరిశీలకులుగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా వేపాడ చిరంజీవి రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశమై ఎన్నిక గెలుపు యొక్క ఆవశ్యకతను గురించి పట్టభద్రులకు మాజీమంత్రి గొల్లపల్లి తెలియజేసినారు. ఒకే రోజు నాలుగు మండలాలలో సమావేశాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. అభ్యర్థి చిరంజీవి రావు ఈ నియోజకవర్గానికి చెందిన వాడు కావడంతో



నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోంది అని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం మాజీ శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు



గారు, రాజాన కొండనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులారా మాస్టర్‌ను గెలిపించండి: కోరాడ రాజబాబు



విద్యావంతుడు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు ప్రతిభావంతుడైన డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకి మీ మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పలు విద్యాసంస్థలకు భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కోరాడ రాజబాబు అన్నారు. రఘు ఫార్మసీ కళాశాలలో ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని ఓట్లు కలిగిన వారందరితో సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిని వివరించి ఉపాధ్యాయుల హక్కులను ఎమ్మెల్సీ డాక్టర్ చిరంజీవి రావు ద్వారా పొందగలరని ప్రతిభను ప్రోత్సహించి రాజకీయాల్లో కొత్త వరవడిని తీసుకురావాలని విద్యావంతులకు ఏదైనా సాధ్యమని మీ అమూల్యమైన ఓటు ముద్రను డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మాస్టర్‌కి వేసి మీ ప్రతిభను రాష్ట్రానికి చాటి చెప్పాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



పార్వతీపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవి రావు ప్రచారం నిమిత్తం సీతానగరం మండలం జోగుంపేటలో ఉన్నటువంటి విద్యాసంస్థలు కేజీబీవీ, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సి ఆధ్యాపకులు, ప్రిన్సిపాల్, సిబ్బంది కలసి వారి యొక్క అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును మన అభ్యర్థి చిరంజీవిరావుకి వేసి గెలిపించాలని కోరడం జరిగింది.

## ఇంటింటికి ఓటును అభ్యర్థిస్తున్న యనమల కృష్ణుడు



ఎస్.కోట నియోజకవర్గం, కొత్తవలస మండలం, సంతపాలెం, దందేరు, ఘనిశెట్టిపాలెం, గులివిందాడ గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితా కుమారి అధ్యక్ష తన విద్యావంతుడైన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అబ్జర్వర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు గ్రామాలలో ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్లకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులతో ఎన్నికల ప్రచారం



అనకాపల్లి పట్టణంలోని స్థానిక కోర్టు కాంప్లెక్స్ లో బుధవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులతో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్సీఅభ్యర్థి డా వేపాడ చిరంజీవి రావు మాస్టారు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## చిరంజీవిరావు తరుపున ఓట్లను అభ్యర్థిస్తున్న గొల్లపల్లి



మాడుగుల నియోజకవర్గం, కోటపాడు మండలం, చౌడువాడ గ్రామం, జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యుడిగా టిడిపి తరపున పోటీ చేయుచున్న డా. వేపాడ చిరంజీవిరావు తరపున మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఓటును జీవిజి కుమార్, మాజీ శాసన సభ్యులు గవిరెడ్డి రామా నాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావులు ఓట్లను అభ్యర్థిస్తున్నామన్నారు.



పార్వతీపురం, ఉత్తరాంధ్ర పట్టబద్రుల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి వేపాడ చిరంజీవిరావు విజయానికి వ్యూహారచన చేస్తున్న పార్వతీపురం పట్టబద్రుల ఎమ్మెల్సీ పరిశీలకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీ మద్దాల సుబ్రహ్మణ్యే శ్వరరావు, మాజీ శాసనమండలి ద్వారపురెడ్డి జగదీశ్వర రావు, మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గద్దె రామ్మోహన్, పల్లా శ్రీనివాస్



గాజువాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం కోసం ఎన్నికల ప్రచారం చేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు పట్టభద్రులను కలిసి, కరపత్రాలను పంచుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ లిస్టులను ఇచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలి.

- పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే

# సైకో పాలనకు బుద్ధి చెప్పాలంటే భూమిరెడ్డిని గెలిపించాలి : మాండ్ర శివానందరెడ్డి



సైకో పాలనకు బుద్ధి చెప్పాలంటే టిడిపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా , పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ పరిశీలకులు శావల దేవదత్ . రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణడోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు "ప్రెస్ మీట్" అనంతరం డోన్ పట్టణములో శ్రీ వేంకటేశ్వర కాలేజ్ నందు. శ్రీసుధ స్కూల్ నుందు పట్టభద్రులతో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఈనాడు సిపిఎస్ రద్దు ఏమైందని, ప్రతి జనవరి నెలలో ఇస్తానని జాబ్ క్యాలెండర్ ఏమైందని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి , నిరుద్యోగభృతి ఏమైందని అన్నారు. కావున వైసిపి ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా 1 ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఎమ్మెల్సీ ఎన్నికలపై సూచనలిచ్చిన బడేటి చంటి



ఎమ్మెల్సీ ఎన్నికల పై నందలూరు టిడిపి కార్యాలయం నందు సమావేశమైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియో జకవర్గ ఇంచార్జి బత్యాల చంగల్ రాయుడు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు బడేటి చంటి ఈ సమావేశంలో పాల్గొన్ని ఎన్నికల నిర్వహణపై గ్రామ కమిటీ అధ్యక్షులు, యూనిట్ ఇం చార్జీలు, బూత్ కన్వీనర్లకు, నాయకులకు తగు సూచనలు ఇచ్చారు.

# ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం మండలం గంగవరం, సంబటూరు పంచాయతీలల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుస్తూ తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ప్రత్యేక హెూదా లేదు, ఉద్యోగులకు జీతాలు సరిగా రావడం లేదు, చదువులు అయిపోయి ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగులు ఉపాధి లేక కూలి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని తప్పకుండా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపిస్తామని టీడీపీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు అంకిరెడ్డి, ఖాదర్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ దివాకర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, తెలుగు యువత నాయకులు పుత్తా ఎల్లారెడ్డి, వీరేందర్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి, చిన్నబ్బ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



ఆళ్ళగడ్డ నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జస్ సమావేశం లో పార్టీ శ్రేణులకు శాసన మండలి ఎన్నికల ప్రచారపై దిశా నిర్దేశం చేసిన ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి



ఉరవకొండ కాలేజీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అబ్యార్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ను మొదటి ఓటు ను వేసి గెలిపించాలని ఉపాధ్యాయులుకు పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు.



పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డిని గెలిపించడం గురించి పార్టీ శ్రేణులకు పరిటాల సునీతమ్మ దిశానిర్దేశం చేయడం జరిగింది. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని గ్రామాల టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు.

# ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎర్రగుంట్ల మండలంలో మార్చి 13వ తారీకు జరగబోవు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఇంటి దగ్గర లేనివారికి ఫోన్ ద్వారా మాట్లాడి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ఎర్రగుంట్ల మండలం బాధ్యులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహానికి కేశవరెడ్డి ఆర్థికసాయం



అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలోనే ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న నాగముని కూతురు పూజిత వివాహనికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసిన శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని కేశవరెడ్డి తెలియజేసారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# అమరావతి



రాష్ట్రంలో పోలీస్ రాజ్యం రాజ్యమేలుతోంది. తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ ఏపీ మాజీ సిఐడీ అడిషనల్ డీజీ సునీల్ కుమార్ పై కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఆదేశించడం శుభ పరిణామం.

- మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు

## వైసిపి నాయకుల్లారా వాస్తవాలు మాట్లాడండి



మోపిదేవి పంచాయతీ పరిధిలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గడపగడపకు ప్రభుత్వం తిరిగే కార్యక్రమంలో భాగంగా మండలి బుద్ధ ప్రసాద్‌పై అవాకులు దివాకులు పేలటంపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవిలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ చింతల మాడ దళితుల మీద మీకు అంత ప్రేమ ఉంటే, మే నెలలో జరిగిన యాక్సిడెంట్ కు భీమా రాలేదు... డిసెంబర్ లో ఎడను నియోజ కవర్గ ప్రజలకు జరిగిన యాక్సిడెంట్ కి బీమా ఎలా వర్తిస్తుంది.... రెండు ఒకే రకం ఆక్సిడెంట్లు కదా అని ప్రశ్నించారు. దళితుల మీద అంత ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి అవనిగడ్డ వచ్చినప్పుడు మీరు చింతల మాడ దళితులను, వెంటపెట్టుకొని వారి సమస్యను ముఖ్యమంత్రికి వివరించేవారు... ఆ పని మీరు ఏమైనా చేశారా... లేదు కదా.. మళ్లీ పైగా వారిని ముఖ్యమంత్రి దగ్గరకు రాకుండా ఆ రోజు సాయంత్రం వరకు స్టేషన్ లోనే ఉంచినది... మీరు కాదా. చింతల మాడ దళితుల తో 27వ తేదీన సత్యాగ్రహ దీక్షకు రాకుండా వారిని 26వ తేదీ రాత్రి మీ రౌడీ మూకలను పంపించి.. ఫోన్ చేయించి... దీక్షకు వెళ్ళవద్దు అని, బెదిరించినది మీరు కాదా.వాస్తవాలు మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడకుదుటి జనార్ధన రావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, పోలిమెట్ల ఏసుబాబు, దిడ్ల రాంబాబు, చందన రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పాలిస్తున్నది ప్రజాప్రతినిధులా? పోలీసులా ?



జగ్గయ్యపేట పట్టణంలో నిన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వార్డు కౌన్సిలర్ల పై వైసీపీ నాయకులు, పోలీసు వారు చేసినటువంటి దౌర్జన్యాన్ని నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి మెమొరాండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు మాట్లాడుతూ జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన తీరు చూస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందనే విధంగా అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం లేదు ఈ రాష్ట్రంలో అంతా కూడా రాజారెడ్డి రాజ్యాంగమే నడుస్తుంది అనడానికి నిన్న జరిగినటువంటి కౌన్సిల్ సమావేశంలో జరిగినటువంటి సంఘటనలు నిదర్శనం అన్నారు. ఈ రాష్ట్రాన్ని ప్రజాప్రతినిధులు పరిపాలిస్తున్నారా? లేక పోలీసులు పరిపాలిస్తున్నారా అని ప్రశ్నించారు?

## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు



జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అన్న ఎన్టీఆర్ మాజీ సెక్యూరిటీ అధికారి చిరుమామిళ్ల నరసయ్య, మాజీ మంత్రివర్యులు మాకినేని పెదరత్తయ్య, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ హాజరైనారు. ఎన్టీఆర్ మాజీ సెక్యూరిటీ అధికారి చిరుమామిళ్ల నరసయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజల కోసం చేసిన సేవలను మనందరం స్మరించుకోవడానికి అలానే ఈరోజున తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం - చారిత్రక నేపథ్యం అనే అంశం మీద శత జయంతి ఉత్సవాలు నిర్వహిం చడం చాలా సంతోషం. ఈ కార్యక్రమం లో దాసరి రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య నాయుడు ఓంకార్, కాట్రగడ్డ రామకృష్ణ, ఈరంటి వరప్రసాద్, పోతురాజు సమత, నూకవరపు బాలాజీ, మన్నవ వంశీకృష్ణ, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, మద్దిరాల గంగాధర్, పప్పుల దేవదాస్, నూతలపాటి రామారావు, షేక్ అబ్దుల్ గని, మల్లె విజయ, నేపాక పద్మ తదితరులు పాల్గొన్నారు.



## నేడు తారకరత్న దశదిన కర్మ

నందమూరి తారకరత్న దశదినకర్మ గుంటూరు ఎస్వీఎస్ కాలనీలోనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద 2 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని నిర్వాహకులు లంకా కిరణ్ కుమార్, నందమూరి బాలకృష్ణ అభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

### ప్రజల సొమ్ముతో ప్రచార ఆర్భాటం



పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిన్ననే రైతు సోదరులందరికీ 13వ విడత పిఎం కిసాన్ అమౌంటు రైతుల ఖాతాలో జమ అయినప్పటికీ, ఈరోజు ముఖ్యమంత్రి తెనాలి బహిరంగ సభలో తాను ఈరోజు ఏదో ఇచ్చినట్లుగా నాలుగో విడత రైతు భరోసా బటన్ నొక్కుతున్న అంటూ ప్రకటన చేయటం హాస్యాస్పదం అన్నారు.ప్రచార ఆర్భాటంతో ప్రజల సొమ్మును వృధా చేయటం జగన్మోహన్ రెడ్డి గారికి ఎవరు సాటిరారని అన్నారు.



### టిడిపి నాయకుల నిరసన ర్యాలీ

శావల్యాపురం మండలం గంటవారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోత్సాహంతో వైసిపి దుండగులు ప్రయత్నించడం దుర్మార్గమని టిడిపి నాయకులు అన్నారు. శావల్యపురం మండలం టిడిపి అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు అధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శావల్యాపురం మండల పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని జడ్పిటిసి పారా హైమావతి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేసారు.



### రాష్ట్రంలో సంక్షేమమా.. సంక్షోభమా ..!

అప్పుల ఊబిలో కూరుకుపోతున్న జగన్ రెడ్డి అప్పుల ఆంధ్ర కావాలో ..చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి ప్రధాన పయనించే ఆంధ్రప్రదేశ్ కావాలో ప్రజలు నిర్ణయించాల్సిన సమయం ఆసన్న మైందని మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు అన్నారు. ముప్పాళ్ళ మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. సంక్షేమం పేరుతో సామాన్య మధ్యతరగతి ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారన్నారు. సంక్షేమాన్ని బుచిగా చూపిస్తూ అభివృద్ధి మచ్చుకైనా లేకుండా రాష్ట్రాన్ని 20 ఏళ్ళ వెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాడు-నేడు అంటూ వైసీపీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. పాఠశాలల విలీనం, స్కూళ్ల మూసివేత వంటి తుగ్లక్ నిర్ణయాలతో మొత్తం విద్యా వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారు.

– దామచర్ల జనార్థన్, మాజీ ఎమ్మెల్యే

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలంటే శ్రీకాంత్‌ను శాసనసభకు పంపాల్సిందే!

## – ఆలపాటి, అబ్దుల్ అజీజ్



తూర్పు రాయలసీమ పరిధిలో నిరుద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని.. వారందరి సమస్యలు పరిష్కారం అవ్వాలంటే టీడీపీ అభ్యర్ది శ్రీకాంత్ ను శాసనమండలికి పంపాలని మాజీ మంత్రి ఆళ్ళపాటి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 29 వ డివిజన్ లో వెంకట్ రెడ్డి నగర్‌లో దొడ్డప నేని రాజా నాయుడు ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి. కరపత్రాలను పంచిపెట్టారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలిని రద్దు చేస్తామని ప్రకటించిన సీఎం జగన్ కు.. ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదన్నారు.టీడీపీ అభ్యర్దిగా బరిలో ఉన్న కంచర్ల శ్రీకాంత్ మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి వారు కొనియాడారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# శ్రీకాంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : దొమ్మాలపాటి రమేష్



మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలంలో నాయకులు కార్యకర్తల సమావేశంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి పట్టభద్రులు అందరూ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ కోరారు. అలాగే మండల నాయకులకి క్లస్టర్.యూనిట్ ఇంచర్జ్ లకు పటబద్రుల ఓటు ఎలా వెయ్యలనే అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం మండలంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ , బూత్ ఇంచార్జీ లు పాల్గొన్నారు.



కనిగిరి,సిఎస్ పురంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పాల్గొన్న టీడీపీ నాయకులు.

# శ్రీకాంత్‌ను గెలిపించాలని కరపత్రాలతో ప్రచారం

తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాగంగా తెలుగుదేశంపార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు . క్లస్టర్ 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్ మిరియు టీడీపి కార్యకర్తలతో, ఉపాధ్యాయులను, సిబ్బందికి, పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో మన తూర్పు రాయలసీమ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్‌ని మొదటి ప్రాధన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది.





శాసనమండలి తూర్పురాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మద్దతుగా చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ.

# కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించండి



యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలంలోని సచివాలయం - 2 తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులు గ్రాడ్యుయేషన్‌లను కలిశారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి బట్టు సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జి రావిక్రింది సుబ్బరత్నం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పి చిన్న వెంకటేశ్వర్లు, పఠాన్ ఖాన్, సిమరెడ్డి,తదితరులు హాజరయ్యారు.



కొనకనమిట్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా మండలంలోని రేగడపల్లి, వాగుమడుగు,గనివానిపాడు గ్రామల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బాబురావు, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రత్నం ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనకనమిట్లలో ప్రచారం : వలవల



కొనకనమిట్ల మండలం టిడిపి ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా మండలంలోని పెదారికట్ల, గొట్లగట్టు, సిద్ధవరం పంచాయ తీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు,తాడేపల్లిగూడెం టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చప్పిడి రామలింగయ్య, గొట్లగట్టు సర్పంచ్ మరియు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెరికె సూకదేవ్, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పరిటాల సుబ్బయ్య, యూనిట్ ఇన్చార్జులు మువ్వా కాటంరాజు, కందర నాసరయ్య, నాగిరెడ్డి భీమాంజనేయరెడ్డి, బరిగే బాలయ్య , కృష్ణారెడ్డి ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి. ఎన్నికల్లో ఓట్లు కూడా వేసే అవకాశం లేకుండా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. - అమరనాథ్‌రెడ్డి, మాజీ మంత్రి

# చక్రాయపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా ముఖ్య పరిశీలకుడుగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చినటువంటి ఎమ్మెల్సీ, సత్యనారాయణ రాజు పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రానాథ్ రెడ్డి, జి. టెక్ రవి, పులివెందుల నియోజకవర్గము చక్రాయపేట మండల టీడీపీ కన్వీనర్ తాళ్లపల్లి మహేశ్వర రెడ్డి స్వగృహంలో క్లస్టర్ మరియు యూనిట్ సభ్యులతో అలాగే మండల నాయకులతో మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డికి ఓటు వేసి వేయించి ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరడం జరిగింది. తరువాత నాగుల గుట్టపల్లి, బాలతిమ్మయ్య గారిపల్లి, దేవరగుట్టపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.

# భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం



గుంతకల్లు నియోజకవర్గం ఇందార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ. ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు పామిడి మండలం క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో నీలూరు నుండి రామరాజుపల్లి వరకు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు గెలవాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు పట్టభద్రుల ను ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిం చారు.ఈ కార్యక్రమం లో రాజేష్ నాయక్.పల్లె శ్రీనివాసులు, నారాయణస్వామి, ముసలిరెడ్డి, ఆనందబాబు, హనుమంత రెడ్డి, రామలింగారెడ్డి,అనుంపల్లి సుంకప్ప,సుదర్శన్ బాబు, ఓబులాపురం వెంకటేష్, మారుతీ ప్రసాద్ రెడ్డి,మాజీ డీలర్ సుంకన్న, కండ్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివా సులు, మహానందు, హరీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకై సమీక్ష



తెలుగుదేశం పార్టీ అదేశల మేరకు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల స్వగృహం మాధవి నగర్ నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సి టీడీపీ అభ్యర్థిగా భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని గెలిపించాలని సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని.ఈ పది రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాండ్ర శివానంద రెడ్డి, పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై అవగాహన సమావేశం



మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలంలో నాయకులు కార్యకర్తల సమావేశంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గారికి పట్టభద్రులు అందరూ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మదనపల్లి మాజీ శాసనసభ్యులు , నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ కోరారు అలాగే మండల నాయకులకి క్లస్టర్ , యూనిట్ ఇంచర్జ్ లకు పటబద్రుల ఓటు ఎలా వెయ్యాలనే అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం మండలంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ , బూత్ ఇంచార్జీ లు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## భూమిరెడ్డిని గెలిపించుకుందాం...

అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలు మేరకు నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో క్లస్టర్లో ఈరోజు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏరియా ఇన్చార్జులు బాబావలి , గౌసియా, శ్రీనివాసులు, కుంచపు వెంకటేష్, వసుంధర,బెస్త శంకర్ , నాగరాజు,కొండ, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణంలోని 23,24 వార్డులలో వార్డు పట్టభద్రులను ఓటు అభ్యర్థించి మీ అమూల్యమైన మొదటి(1) ప్రాధాన్యత ఓటును భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి శ్రీ ఆర్ పవన్ కుమార్ గౌడ్ అభ్యర్థించడం జరిగింది.



## ఉరవకొండలో ఎన్నికల ప్రచారం

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గ స్థాయిలో విడపనకల్లు గ్రామంలో విడపనకల్ మండల కన్వీనర్ జి.డి చిన్న మరయ్య గారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అబ్యార్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ను మొదటి ఓటు ను వేసి గెలిపించాలని ఉపాధ్యాయులు కు గ్రాడ్యుయేట్ ఓటర్ ల కు విజ్ఞప్తి చేసారు.



రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం భానుకోట పంచాయతీలో పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా ప్రచార కార్య క్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇప్పుడు టెన్త్ క్లాస్ వరకు బస్సు పాస్ ఇస్తున్నారు.. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పీజీ వరకు ఉచిత బస్సు పాస్ అందజేస్తాం. ఇక వసతి విద్యా దీవెనను రద్దు చేసి నేరుగా కాలేజీలకే ఫీజులు చెల్లిస్తాం.

– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలి



రాష్ట్రంలో సాగుతున్న అరాచక అవినీతి పాలన పోవాలంటే మళ్ళీ చంద్రబాబుని గెలిపించి మంచి పాలన సాధించుకోవాలని దేశం పార్టీ సీనియర్ నాయకుడు అరుకు పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యదర్శి గర్భాపు ఉదయభాను అన్నారు. మండలంలోని బలిజిపేట గ్రామపంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన అరాచక అవినీతిమయు అయిపోయిందన్నారు. రాష్ట్రంలో మరల మంచి పాలన సాధించుకోవాలంటే చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల్లో తప్పక గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులు, ఆర్టీసీ చార్జీలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూపోతూ ప్రజలపై ఆర్థిక భారం మోపడం జరిగిందన్నారు. దీంతో ప్రజలంతా వైసిపి పనులపై పూర్తిగా విసిగించింది ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా పనిచేయాలి



ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తముల అశోక్ రెడ్డి బుధవారం గిద్దలూరు టిడిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అలానే 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు పని చేయాలని అన్నారు. ఎన్నికలలో కూడా కార్యకర్తలు కీలకపాత్ర పోషించి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజలకు టిడిపి కార్యకర్తలు మరింత చేరువ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలలో నిబంధనలకు నీళ్లు : ఇంటూరి



కందుకూరు మున్సిపాలిటీలో భవనాలు నిర్మించుకునే విషయంలో సామాన్య ప్రజలకు ఒక న్యాయం. వైసిపీ వాళ్లకైతే మరో న్యాయం అధికారులు అమలు చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పత్రిక ముఖంగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా కొంత స్థలాన్ని భవనాలు నిర్మించుకునేవారు మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. పామూరు రోడ్‌లో నిర్మిస్తున్న ఇళ్లకు మున్సిపాలిటీ ఎలా అనుమతి ఇచ్చిందన్నారు. రోడ్డు ఆనుకొని గదులు నిర్మించడం వెనక డబ్బులు చేతులు మారాయని నాగేశ్వరరావు ఆరోపించారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్



అత్తిలి పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ పేదల కడుపు నింపుతుంది. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నడుపుతున్న క్యాంటీన్లో బుధవారం 169వ రోజు అత్తిలి పట్టణంలోని పేదలు, వృద్ధులు, కార్మికులు, వికలాంగులు వచ్చి భోజనాలు చేశారు. అన్నదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపి వెళ్లారు. టిడిపి నాయకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పర్యావరణానికి హాని కలిగిస్తున్న వైసీపీ ప్రభుత్వం : మండలి



ప్రభుత్వం పర్యావరణానికి హాని కలిగిస్తుందని మాజీ మంత్రి, అధికార భాషాసంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. వేంపల్లెలోని ఏఐసిసి ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. మేధావులు మౌనం సమాజానికి చేటు తెస్తుందన్నారు. ప్రకృతి వనరులైన గనులు, ఇసుక, మట్టిని వైసీపీ ప్రభుత్వం దోచేస్తుందని ధ్వజమెత్తారు. పర్యావరణానికి హానికలిగించే అంశాలను వైసీపీ కలిగిస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏ ఊరికి వెళితే అక్కడ ఉన్న చెట్లను నరికివేయడం జరుగుతోందన్నారు. చెట్లను పెంచాలే కాని నరికివేయడం ఏమిటనీ ఆయన సీఎంను ప్రశ్నించారు. ఒక వైపు పర్యావరణ పరిక్షణ కోసం మొక్కలను పెంచాలని చెబుతూనే మరోవైపు ఏపుగా పెరిగిన చెట్లను నరికివేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాథమిక విద్యలో మాతృభాష తప్పని సరిగా ఉండాలని జాతీయ విద్యా విధానం సూచిస్తున్న విషయాన్ని బుద్ధప్రసాద్ గుర్తుచేశారు. ప్రాథమిక విద్యను తెలుగులో బోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, శివ, వెంకటేస్, బద్రి, రాఘువయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి : బండారు ఆనంద్



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి మద్దతు తో బరిలో ఉన్న భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డిని గెలిపించాలని గుంత కల్లు టిడిపి పట్టణ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్ ఓటర్లను కోరారు. బుధవారం పాత గుంతకల్లులోని పలు ప్రైవేట్ పాఠశాలలో ప్రచారం నిర్వహించి టిడిపి బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రు లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో టిడిపి బిసి నాయకులు, కురబ సంఘం సభ్యులు బ్యాంకు జగదీష్, 8వ వార్డు టిడిపి ఇంచార్జ్ కోడిశీన, 17వ ఇంచార్జ్ మునయ్య, 28వ ఇంచార్జ్ బిఎస్. శ్రీధర్, 33వ ఇంచార్జ్ కెఎల్. శీన, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చాంద్ బాష, నాయకులు సి. నారాయణ, ఉడదల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డికి ఓటెద్దాం నిరుద్యోగ సమస్యను నివారిద్దాం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పి, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుదామని ఉపాధ్యాయులను, ప్రైవేట్ ఉపాధ్యాయులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని కేజీబీవీ, గోల్డెన్ బెల్స్ పాఠశాలల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల, నిరుద్యోగుల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అందుకు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మరియు నిరుద్యోగులు ఓటు వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్జీ శివశంకర్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి గోవిందరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గురుప్రసాద్, గడ్డం రామాంజనేయులు, తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, మాజీ ఎంపీటీసీ లింగన్న, పాలబండ్ల రామన్న, లింగన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1949



సరోజినీ నాయుడు వర్ధంతి. భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి, తొలి మహిళా గవర్నర్‌గా పనిచేశారు.

మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

మొదటిసారి ముఖ్యమంత్రిగా...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1995 సెప్టెంబర్ 1న బాధ్యతలు చేపట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



బుధవారం, 2 మార్చి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



కథానాయకుడు

1965లో విడుదలైన 12 చిత్రాలలో 9 చిత్రాలు విజయవంతమవగా 8 చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. ఒకే సంవత్సరంలో ఇన్ని విజయాలు సాధించిన కథానాయకుడు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ప్రజల సొమ్మంటే ఎంత చులకనో

ముఖ్యమంత్రి పదవి ప్రధానమంత్రి పదవి కంటే పెద్దదా?. 50, 100 కిలోమీటర్లు ప్రయాణించడానికి స్వయాన ప్రధానమంత్రి రోడ్డు మార్గంలో వెళుతుంటారు. అటువంటిది 28 కిలోమీటర్ల దూరం మహా అయితే అరగంట ప్రయాణం. ఈ కొద్ది దూరానికి సీఎం జగన్ హెలికాప్టర్‌లో వెళ్లడం చర్చనీయాంశంగా మారడమే కాకుండా పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగాయి. ప్రజల సొమ్ము అంటే జగన్‌కు ఎంత చులకన భావమో, ఎంతగా దుబారా చేయవచ్చో సీఎం జగన్ ఈ విధంగా ఆచరించి చూపుతున్నారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో కూతవేటు దూరానికి జగన్ ఆకాశ ప్రయాణం లో తప్ప వెళ్ళలేరా అని ప్రశ్నిస్తున్నారు. మూడో విడత వైఎస్సార్ భరోసా, పీఎం కిసాన్ నిధుల జమ, పంటల నష్టపోయిన రైతన్నకి ఇన్ పుట్ సబ్సిడీ డబ్బులు మంగళవారం సీఎం జగన్ తెనాలిలో లబ్ధిదారుల ఖాతాల్లో వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జగన్ తాడేపల్లి నుంచి తెనాలి కేవలం 28 కిలోమీటర్ల దూరం కారులోనే త్వరగా వెళ్లే అవకాశం ఉంది. ఎందుకంటే సీఎం ప్రయాణించి మార్గంలో పోలీసులు సహజంగానే ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిపివేస్తారు. దానితో కేవలం 20 నిమిషాల్లోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. అంత మాత్రానికి హెలికాప్టర్ ఉపయోగించడం, దాని కోసం తెనాలిలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం, అక్కడి నుంచి సభా స్థలికి చేరుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు వంటివన్నీ ఖర్చుతో కూడుకున్న పనులే. ప్రజాధనం దుర్వినియోగం, అధికార దర్పాన్ని ప్రదర్శించడం తప్ప హెలికాప్టర్ వినియోగించవలసిన అవసరం ఏముందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో రహదారులన్నీ గుంతల మయమే. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలకు గురి కావటం ఖాయం. గతుకులు, గుంటలు ఉన్న రోడ్లపై ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ప్రయాణిస్తే నలుగురు నవి పోతారేమోనన్న భ్రమలు జగన్‌కు ఉండొచ్చు. లేదా రహదారుల దుస్థితిని చూడవలసి వస్తుందన్న జంకు అయి ఉండొచ్చు. గుంతలతో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల ముఖ్యమంత్రి జగన్ కాబట్టి హెలికాప్టర్లో వెళ్లారు. అదే రోడ్లో ప్రయాణించి వేలాది మీద పరిస్థితి ఎలా ఉంటుందో ఆయనకి తెలియదా. ప్రజలు కాబట్టి ఎలా ఉన్నా మరి ఇబ్బంది ఏమీ లేదు. రోడ్లను గతుకుల మాయం చేసిన జగన్ మాత్రం ప్రయాణిస్తారనుకోడం భ్రమ మాత్రమే అవుతుందన్నది నిర్వివాద అంశం. జనం సొమ్మును వృధా చేయటం వైసిపి అధినేతకు కొత్తేమీ కాదు. ప్రజా వేదిక కూల్చివేత, అమరావతిలో నిర్మాణాలను పూర్తి చేయకుండా వదిలిపెట్టడం వంటి సంఘటనలన్నీ సీఎంకు ప్రజల సొమ్ము అంటే ఎంత నిర్లక్ష్యమో అర్థమవుతుంది. అలాగే దావోస్‌లో పెట్టుబడిదారుల సమావేశానికి ప్రభుత్వ సొమ్ముతో విమానంలో వెళ్లి దారిలో రెండు రోజులు పాటు లండన్‌లో ఆగి వ్యక్తిగత పనులు చూసుకోవడం కూడా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సంఘటన కిందకే వస్తుంది.

## చంద్రబాబు 'విజన్'కు విశ్వవ్యాప్త గుర్తింపు





శ్రీనివాస ప్రసాద్

అమరావతికి విశ్వవ్యాప్తంగా మరో గుర్తింపు లభించింది. ప్రపంచవ్యాప్తంగా వున్న ఆరు అత్యుత్తమ నగరాలలో ఒకటిగా అమరావతికి స్థానం దక్కింది. ప్రఖ్యాత ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ మాగజైన్ ఈ నగరాల జాబితా రూపొందించింది. అమరావతికి దక్కే ఏ గుర్తింపులో నైనా ముందుగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాత్ర గురించి ప్రస్తావించుకోవాలి. అమరావతి అనేది చంద్రబాబు కలల పంట. ప్రపంచమే మెచ్చే విధంగా అమరావతి నగరాన్ని నిర్మించి దానిని ఖ్యాతి అజరామరం చేయాలనేది చంద్రబాబు ఆశయం. ప్రాపంచిక మార్పులను కాలానికంటే ముందే గ్రహించి అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక రూపొందించారు. రాష్ట్ర ఆర్థిక లోటు, భవిష్యత్ ఆదాయాన్ని దృష్టిలో వుంచుకొని అమరావతిని సంపద సృష్టి కేంద్రంగా మలచాలని నిర్ణయించారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ఖజానాపై ఏమాత్రం ఆర్థికభారం పడకుండా, స్వయం సమృద్ధనగరం నగరంగా తీర్చిదిద్దాలనేది చంద్రబాబు ఆకాంక్ష. అందుకోసం తన రాజకీయ జీవనంలో నాలుగు దశాబ్దాలుగా ప్రోది చేసుకున్న విశ్వసనీయతను ఫణంగా పెట్టారు. చంద్రబాబుపై అపార నమ్మకంతో 33 వేల ఎకరాలను అక్కడి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. ఒకే ఒక వ్యక్తిని నమ్మి అంత పెద్ద మొత్తంలో భూమిని, అంతేకాదు తమ సర్వస్వాన్ని ప్రభుత్వానికి ఇవ్వటమనేది ప్రపంచ చరిత్రలోనే అరుదైన సంఘటన. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే ప్రపంచమే తెలుగునేల వైపు తలొంచి చూసేది. ఈ తరుణంలో రాజకీయం వికృత రూపం దాల్చింది. అమరావతి నిర్మాణం పూర్తయితే తమకు రాజకీయ సమాధి ఖాయమని భావించిన నాయకులు దానిని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజానీకాన్ని మభ్య పెట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఉన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చినా, తమ పరిధిలో లేని అంశంపై మోసపూరిత హామీలు ఇస్తూ ఎన్నికల రాజకీయానికి తెరతీశారు. అమరావతి నగర ప్రణాళిక ప్రపంచ నగరాల ను తలదన్నే విధంగా వుండటం తెలుగుజాతి గర్వపడే విషయం. అందుకు కారకుడైన చంద్రబాబును తెలుగు గడ్డ పై పుట్టిన ప్రతి ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకుండా అభినందించాల్సిందే. అయితే అంతటి ఔదార్యం వర్తమాన రాజకీయ నాయకులలో వుందనుకోవటం భ్రమే అవుతుంది. మెక్సికో లోని స్మార్ట్ ఫారెస్ట్ సిటీ, అమెరికా లోని టెలోసా, సౌదీ అరేబియా లోని ద లైన్ సిటీ, దక్షిణ కొరియా లోని ఓషియానిక్ బుసాన్, చైనా లోని చెంగ్డో స్కై వ్యాలీ నగరాలు సరసన అమరావతి నిలిచింది. రాజధాని నిర్మాణం పూర్తయితే ఆ అయిదు నగరాలను తోసిపుచ్చిన ప్రపంచపటంలో ప్రథమ స్థానం ఆక్రమిస్తుందనటం లో సందేహం లేదు. చంద్రబాబు కు వున్న ' విజన్' కు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అనుక్షణం అభివృద్ధి కోసం పరితపించే చంద్రబాబు వంటి వారికి అధికారం అలంకారం కాదు. అధికారానికే అలంకారం. చంద్రబాబు చేతిలో అధికారం వుంటే రాష్ట్రమే కాదు, భావితరాల భవిష్యత్ సైతం భద్రంగా వుంటుంది. రాజకీయాలకు అతీతంగా తెలుగువారంతా ఆ దిశగా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమయింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



కొండల్ని పిండి చేస్తున్నారు. అస్మదీయులకు ఇసుక ర్యాంపులు. నచ్చిన వారికి బోర్లులు. నదీ గర్భంలోని సున్నపురాయి నిక్షేపాలను తవ్వేస్తున్నా పట్టించుకునే దిక్కు లేదు. ప్రశ్నిస్తే దాడులు. బాధితులపైనే ఎదురు కేసులు! అరాచకమే జగన్ పాలనకు ఆదర్శం. - దేవినేని ఉమామహేశ్వరరావు,మాజీ మంత్రి

# జగన్ రైతు సంక్షేమం అంతా మోసం: శ్రీనివాసరెడ్డి



జగన్ రైతు సంక్షేమమంతా అవినీతి, మోసం అని తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిన్న తెనాలిలో ఉత్తుత్తి బటన్లు నొక్కి, బూటకపు రైతు భరోసాపేరుతో మరోసారి రైతుల్ని వంచించి తన రైతుద్రోహం నైజాన్ని బయటపెట్టుకున్నారని, అబద్ధాలు, అవాకులు, చవాకులు, చౌకబారుసవాళ్లతో ముఖ్యమంత్రి నిన్నటి బహిరంగసభలో వికృతవిన్యాసాలన్నీ ప్రదర్శించాడని ఆయన ఆరోపించారు. "కష్టం, కన్నీళ్లు తప్పమరొకటి తెలియని రైతుల్ని మోసాలు, అబద్ధాలతో బహిరంగంగానే జగన్మోహన్ రెడ్డి మోసగించాలని చూడటం సిగ్గుచేటు. తనదికాని, తనుచేయని, రాష్ట్రప్రభుత్వానికి అసలేమాత్రం సంబంధంలేని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధుల్ని తానే ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి చెప్పడం సిగ్గుచేటు...తీవ్ర అవమానకరం కూడా. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎంతమంది అన్నదాతలకు రైతుభరోసా నిధులిస్తుందో, ఎందరికి పీఎం కిసాన్ నిధులు వస్తున్నాయో ముఖ్యమంత్రికి తెలుసా? ఒకనెలలో తమప్రభుత్వం 50 లక్షలమందికి రైతుభరోసా నిధులిచ్చిందని, మరోనెలలో 52లక్షలమందికి ఇచ్చామని ముఖ్యమంత్రి చెబుతున్నాడు. కానీ వాస్తవంలో పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకంకింద రాష్ట్రంలో కేవలం 36.70లక్షల మంది రైతులకుమాత్రమే కేంద్రప్రభుత్వం నుంచి డబ్బులు వస్తున్నాయి. అంతేమొత్తానికి ఏపీప్రభుత్వం కూడా తనవంతు వాటాగా ఇవ్వాల్సిన డబ్బుని ఇస్తోంది. కానీ ముఖ్యమంత్రి ఆయన పరివారం, పనికిమాలిన తన మీడియాలో మాత్రం 50లక్షల మందికీ, 52లక్షలమందికి రైతురుణమాఫీ డబ్బులిచ్చినట్టు డబ్బాలు కొట్టుకుంటున్నారు." అని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులకు జరిగిననష్టం, రాష్ట్రంలో సంభవించిన రైతుల ఆత్మ హత్యలు రాష్ట్రచరిత్రలో ఎన్నడూలేవన్నది పచ్చినిజమన్నారు.

2014-19 మధ్యన దేశంలో వ్యవసాయవృద్ధిరేటు 7.86ఉంటే, రాష్ట్రంలో 11.23శాతం నమోదైందన్నారు. రాష్ట్ర వ్యవసాయవృద్ధి రేటుని రెండంకెలకు చేర్చిన ఘనత చంద్రబాబుదే అని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో టీడీపీప్రభుత్వం బోనస్ ఇచ్చి, రైతుల్ని ఆదుకుందన్నారు.

రైతులపై, వ్యవసాయంపై జగన్‌కు ప్రేమాభిమానాలుంటే వ్యవసాయమోటార్లకు మీటర్లు ఎందుకు పెడుతున్నాడు? ధాన్యంసొమ్ము సకాలంలో ఎందుకు చెల్లించలేకపోతున్నాడు.. రాష్ట్రంలోని సాగునీటిప్రాజెక్ట్‌లను ఎందుకు పూర్తిచేయడంలేదు?అని ప్రశ్నించారు. రైతుని రాజుగా చూడాలని, వ్యవసాయాన్ని పండుగలా మార్చాలని తపించిన వ్యక్తి చంద్రబాబే అని అన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలిచింది టీడీపీప్రభుత్వమే. అలాంటి నాయకుడికి బహిరంగ సవాళ్లు విసిరే స్థాయి జగన్‌కు లేదన్నారు. 175 నియోజకవర్గాల్లో పోటీచేసే దమ్ము, ధైర్యం చంద్రబాబుకి ఉన్నాయన్నారు. తెనాలిలో జగన్ చేసిన ప్రసంగం అంతా ఉత్తరకుమార ప్రగల్భాలేనని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడాన్ని అతని తల్లి, చెల్లే ఇష్టపడటంలేదని ఆయన అన్నారు.

# సునీల్ కుమార్‌పై కేంద్రం కఠినచర్యలు తీసుకోవాలి : ఆనందబాబు



ఏపీ సీఐడీ అధిపతిగా పనిచేసిన పీ.వీ.సునీల్ కుమార్ వ్యవహారశైలి, అవినీతిబాగోతంపై కేంద్రం విచారణకు ఆదేశించడం శుభపరిణామమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు , మాజీమంత్రి నక్కాఆనంద్ బాబు తెలిపారు. అతను పాలకుల మెప్పుకోసం ప్రతిపక్ష నేతల్ని హింసించిన విధానం, రాష్ట్రంలో పౌరులహక్కులు మంటగలిపిన తీరుపై, టీడీపీ లీగల్ సెల్ ఫిర్యాదుపై కేంద్రప్రభుత్వం స్పందనను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ "సీఐడీ అధిపతిగా ఉన్న సునీల్ కుమార్, చిన్నపిల్లలు మొదలు, 75ఏళ్లు దాటిన వృద్ధుల వరకు అందరిపై తప్పుడుకేసులు పెట్టి హింసించాడు. అమరావతిలో భూముల కుంభకోణం పేరుతో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీమంత్రి నారాయణపై కూడా సునీల్ కుమార్ తప్పుడు కేసులు పెట్టాడు. చివరకు ఆ వ్యవహారంలో సీఐడీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయింది. సునీల్ కుమార్ జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం పనిగట్టుకొని మరీ టీడీపీ నేతల్ని వేధించాడు. అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రలను దారుణంగా హింసించాడు. అర్ధరాత్రి దొంగల్లా సీఐడీ సిబ్బంది ప్రతిపక్షనేతల ఇళ్లలోకి చొరబడే దుస్థితిని సునీల్ కుమార్ కల్పించా డు. పీ.వీ.సునీల్ కుమార్ తనను కస్టోడియల్ టార్చర్ కు గురిచేశాడని, దానిపై విచారణ జరపాలని వైసీపీఎంపీ రఘురామకృ ష్ణరాజు కూడా ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదుచేశారు. రఘురామకృష్ణరాజుని సీఐడీ పోలీసులు కొడుతుంటే, సునీల్ కుమార్ ఆదృశ్యాలను ఫోన్ ద్వారా జగన్ రెడ్డికి చూపించాడని కూడా చెబుతున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే సునీల్ కుమార్ దురాగతాలకు అంతేలేదు." అని ఆయన తెలిపారు. అంబేద్కర్ ఇండియా మిషన్ పేరుతో ఒకసంస్థను స్థాపించిన సునీల్ కుమార్, దాని ముసుగులో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టి, వివాదాలకు కేంద్రబిందువుగా మారాడన్నారు. మహానుభావుడి పేరుతో పెట్టిన సంస్థను, తన స్వార్థానికి వాడుకున్న సునీల్ కుమార్ తీరు పై కేంద్రం విచారణకు ఆదేశించడం నిజంగా స్వాగతించాల్సిందే అన్నారు. సునీల్ కుమార్ తన స్వార్థం కోసమే సంస్థను స్థాపించాడన్నారు. సునీల్ కుమార్ వ్యవహారశైలి గురించి తెలిసే జగన్ అతన్ని సీఐడీకి అధిపతిని చేశారని విమర్శించారు. దళిత ఐపీఎస్‌ను తన రాజకీయకుట్రలో భాగస్వామినిచేసి, తన అవసరాలకు ముఖ్యమంత్రి వాడుకున్నారాన్నరు. అంబేద్కర్ పేరుతో సంస్థను స్థాపించిన సునీల్ కుమార్.. చివరకు ఆ మహనీయుడి రాజ్యాంగాన్నే అపహాస్యం చేసేలా ప్రవర్తించారన్నారు. అలాంటివ్యక్తిపై ఏపీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కేంద్ర ప్రభుత్వంకూడా తగినచర్యలు తీసుకోవాలని కోరారు. యువగళం పాదయాత్ర మొదలైనప్పటినుంచీ వైసీపీ ప్రభుత్వానికి, జగన్‌కు చెమటలు కారు తున్నాయన్నారు. లోకేశ్‌పై ఈ ప్రభుత్వం 12కేసులు పెడితే వాటిలో 9కేసులు పోలీసులు పెడితే, ఒకకేసు వీఆర్వో పెట్టారు. పోలీసులు ఇంతగా ఎందుకు అత్యుత్సాహం చూపుతున్నారో, ఎందుకు ఇంతటి స్వామిభక్తి ప్రదర్శిస్తున్నారో తెలియడం లేదన్నారు. యువగళం యాత్రలో కూడా లోకేశ్‌పై పెట్టిన తప్పుడుకేసుల్లో పోలీసులే ప్రధానపాత్రధారులు, సూత్రధారులుగా మిగులుతున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో దిగిన లోకేశ్ ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంతుతేల్చేవరకు విశ్రమించడని ఆనంద్ బాబు తేల్చిచెప్పారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: అచ్చెన్నాయుడు



తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకైన ఎన్టీఆర్‌ను అవమానించడం అంటే తెలుగుజాతిని అవమానించడమేనని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. పల్నాడు జిల్లా ఘంటావారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం ఘటనలు వరుసగా జరుగుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఘంటావారిపాలెంలో వైసీపీ శ్రేణులే ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. జగన్ పాలనలో అసాంఘిక, అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.

# అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసిన జగన్: ఏలూరి సాంబశివ రావు



మాట తప్పి మడమ తిప్పడంలో జగన్మోహన్ రెడ్డి తనకు తానే సాటి అని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రతిపక్షంలో అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా వారి సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం అగ్రిగోల్డ్ బాధితుల గోడు వినేందుకు కూడా ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం దుర్మార్గం కాదా? అగ్రిగోల్డ్ బాధితులకు టీడీపీ ప్రభుత్వం మేలు చేస్తే జగన్ వారిని గాలికొదిలేయడమే కాకుండా వారి ఆస్తులనూ అన్యాక్రాంతం చేయడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అగ్రిగోల్డ్ ఆస్తులను సీజ్ చేసి బాధితులకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీనే. డిపాజిటర్లను ఆదుకునేందుకు రూ. 336 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అండగా నిలబడితే జగన్ ఆ నిధులనూ దారి మళ్లించి బాధితులను వంచించారని దుయ్యబట్టారు. జప్తు చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను విక్రయిస్తే రూ. 35 వేల కోట్లు వస్తాయని ప్రతిపక్షంలో ఊదరగొట్టిన జగన్ ఇప్పుడు ఆస్తుల వేలంపై నోరుమెదపకపోవడం దేనికి సంకేతం? అగ్రిగోల్డ్ ఆస్తులను, హాయ్‌లాండ్‌ని తెలుగుదేశం పార్టీ నేతలు కొట్టేశారని విష ప్రచారం చేసిన జగన్ అధికారంలోకి వచ్చాక తన రాజకీయ ప్రయోజనాల కోసం అగ్రిగోల్డ్ బాధితులను పావుగా వాడుకున్నారని విమర్శించారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రూ.1,182 కోట్లు కేటాయిస్తానన్న జగన్ ఆచరణలో ఎందుకు విఫలమయ్యారు? ప్రభుత్వ భవనాలు మొదలుకొని చెట్టూ పుట్టా వరకూ వైసీపీ రంగులు వేయడానికి వేల కోట్ల ప్రజాధనం మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసే జగన్ అగ్రిగోల్డ్ బాధితులకు మాత్రం ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా మనసురావడం లేదన్నారు.

చనిపోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్న హామీని అటకెక్కించారు. అగ్రిగోల్డ్ బాధితులంతా జగన్ బాధితులుగా మారిపోయారన్నారు. జగన్ తన రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించి, ఆస్తులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందుతుంది. ఈ లక్ష్య సాధనలో సాంకేతికత తోడ్పాటు అందించనుంది. డిజిటల్ విప్లవ ఫలితాలు పౌరులందరికీ అందాలి.

- నరేంద్ర మోదీ, ప్రధాని



# ప్రతీకారం కోసం 'పశ్చిమం' ప్రయత్నాలు : రష్యా

## జి-20 మంత్రులకు భారత్ అతిథ్యం




ఉక్రెయిన్, చైనాతో ఉద్రిక్తతలు ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల మధ్య ఐక్యతను ఏర్పరచడానికి అతిథ్య భారత్ చేస్తున్న ప్రయత్నాలను కప్పివేసేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో అమెరికా అగ్ర దౌత్యవేత్త, అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం జి- 20 సమావేశానికి రష్యాకు చెందిన సెర్గీ లావ్‌రోవ్‌తో కలిసి న్యూఢిల్లీకి చేరుకుంటున్నారు. పాశ్చాత్య అధికారుల ప్రకారం, అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు జులైలో బాలిలో జరిగిన జి-20 సమావేశం నుంచి ఒకే గదిలో లేని ఇద్దరు వ్యక్తుల మధ్య సమావేశం అసంభవంగా కనిపించింది. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడానికి వారాల ముందు అంటే 2022 జనవరిలో వారు చివరిగా వ్యక్తిగతంగా కలుసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు అప్పటి నుంచి ఫోన్ ద్వారా మాట్లాడుకున్నారు. అదీ ఇతర సమస్యల గురించే గానీ యుద్ధం గురించి మాత్రం కాదు. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, లావ్‌రోవ్ మంగళవారం ఆలస్యంగా భారతదేశానికి చేరుకున్నారు. ఆధిపత్య మీటలు అనివార్యంగా అదృశ్యమైనందుకు ప్రతీకారం తీర్చుకోవాలని పాశ్చాత్య దేశాలు కోరుకుంటున్నాయని రష్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. అమెరికా, దాని మిత్రదేశాల విధ్వంసక విధానం ఇప్పటికే ప్రపంచాన్ని విపత్తు అంచున ఉంచిందని, సామాజిక ఆర్థికాభివృద్ధిలో రోల్‌బ్యాక్‌ను రేకెత్తించిందని, పేదదేశాల పరిస్థితిని తీవ్రంగా తీవ్రతరం చేసిందని విమర్శించింది. న్యూఢిల్లీలో రెండు రోజుల జి-20 సమావేశాల నేపథ్యంలో బ్లింకెన్, ఆయన చైనీస్ కౌంటర్ క్విన్ గ్యాంగ్‌ల మధ్య సమావేశం గురించి కూడా స్పష్టత లేదు. ఫిబ్రవరి 4న అమెరికా తన తూర్పు తీరంపై అనుమానాస్పద చైనీస్ గూఢచారి బెలూన్‌ను కూల్చివేసిన తర్వాత బ్లింకెన్ గత నెలలో జర్మనీలో చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ యితో తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. గూఢచర్య బెలూన్ ప్రయోగం అమెరికా సార్వభౌమాధికారం, అంతర్జాతీయ చట్టానికి ఆమోదయోగ్యం కాని ఉల్లంఘనగా అమెరికా వ్యాఖ్యానించడం చైనాను ఆత్మరక్షణలో పడేసింది. తైపీతో వాషింగ్టన్ సైనిక మైత్రిని చైనా తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో రష్యాకు చైనా దగ్గర కావడం అమెరికాను ఇరకాటంలోకి నెట్టింది. అందుకే జి-20 సమావేశం ఏ వైపునకు దారితీస్తుందోనని, మూడు అగ్రరాజ్యాలను భారత్ ఏ విధంగా సంతృప్తిపరుస్తుందోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ముకేశ్ కుటుంబానికి జడ్ ప్లస్ భద్రత : సుప్రీంకోర్టు

ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని బుధవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ముంబైలో అంబానీ, కుటుంబ సభ్యులకు భద్రతను కొనసాగించడానికి కేంద్రానికి అనుమతిస్తూ గతేడాది జూలై 22 నాటి ఉత్తర్వులపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ పిటిషనర్ బికాష్ సాహా దాఖలు చేసిన దరఖాస్తుపై సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీచేసింది. దేశంలోను, విదేశాల్లోను ముకేశ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఈ భద్రత కల్పించాలని బుధవారం ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. భద్రతాపరమైన ముప్పు ఉన్నట్లయితే భద్రతను నిర్దిష్ట ప్రాంతానికి లేదా బస చేసే ప్రదేశానికి పరిమితం చేయరాదని జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం సోమవారం పేర్కొంది. భారతదేశం లేదా విదేశాల్లో అంబానీలకు సెక్యూరిటీ కవరేజిని అందించడానికి అయ్యే మొత్తం ఖర్చులు వారే భరించాలని సుప్రీం కోర్టు పేర్కొంది.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌పై రేపు సుప్రీం విచారణ



తమిళనాడు రాష్ట్రంలో మార్చ్ చేపట్టేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)ని అనుమతిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తమిళనాడు ప్రభుత్వం చేసిన అప్పీల్‌పై మార్చి 3న విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు బుధవారం అంగీకరించింది. మార్చి 5 నుంచి పాదయాత్ర ప్రారంభం కానున్నందున ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరమంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ దాఖలు చేసిన వాదనలను చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది.

## వంటగ్యాస్ ధర పెంపు

14.2 కిలోల డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ ధర 50 రూపాయలు పెరిగింది. దీని ధర బుధవారం నుంచి ఢిల్లీలో సిలిండర్ ధర 1,103 రూపాయలకు చేరుకుంది. అదనంగా, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 350.50 పెరిగింది. దేశ రాజధానిలో దాని ధర రూ. 2,119.50. కొత్త రేట్లు వెంటనే అమల్లోకి వస్తాయి.

## అసెంబ్లీలో దుమారం రేపిన చోర్మాండల్ వ్యాఖ్య

శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు బుధవారం అసెంబ్లీలో తీవ్ర దుమారానికి దారితీశాయి. అసెంబ్లీ సమావేశం కాగానే రౌత్‌పై తాను సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చానని బీజేపీ సభ్యుడు అతుల్ భట్కల్కర్ స్పీకర్ రాహుల్ నార్వేకర్‌ను ప్రశ్నించారు. సభ సమావేశమైన వెంటనే భారతీయ జనతా పార్టీ నాయకుడు ఆశిష్ షెలార్ ఈ అంశాన్ని లేవనెత్తారు. చట్టసభల సభ్యులను దొంగలు అంటున్నారని, ఇది రాష్ట్రాన్ని అవమానించడమేనని అన్నారు. మరో బీజేపీ శాసన సభ్యుడు అతుల్ భట్కల్కర్, రాజ్యసభ సభ్యుడిగా ఉన్న రౌత్‌పై ప్రత్యేక హక్కుల ఉల్లంఘన నోటీసును సమర్పించానని, దానిని అంగీకరించాలని స్పీకర్ రాహుల్ నార్వేకర్‌ను కోరారు. ప్రతిపక్ష నేత అజిత్ పవార్, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సిఎల్‌పి) నాయకుడు బాలాసాహెబ్ థోరట్ కూడా ఇలాంటి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని అన్నారు. పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ), కాంగ్రెస్ శివసేన (ఉద్ధవ్) మిత్రపక్షాలు. "అసలు ఏం మాట్లాడారో తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో సభలో ఏ మాటలు మాట్లాడతారో అందరూ జాగ్రత్తగా ఉండాలి. మమ్మల్ని 'జాతీయ వ్యతిరేకులు' అని కూడా పిలుస్తారు" అని థోరట్ అన్నారు. ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన ఎమ్మెల్యేలు నోటీసును ఆమోదించాలని పట్టుబట్టడంతో స్పీకర్ నర్వేకర్ 10 నిమిషాలకు మూడుసార్లు వాయిదా వేశారు. అంతకుముందు రోజు, కొల్హాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రౌత్ "విధిమండల్" (శాసనసభ)ని "చోర్మండల్" (దొంగల శరీరం) అని ఆరోపించారు.

## అమితాబ్, ధర్మేంద్ర ఇళ్లకు బాంబు బెదిరింపు





బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్, ప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్రల నివాసాల సమీపంలో బాంబులు పెట్టినట్లు ఓ ఆగంతకుడు నాగ్‌పూర్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. ఈ బెదిరింపు ఫోన్‌కాల్ మంగళవారం వచ్చినట్లు తెలుస్తోంది. నాగ్‌పూర్ పోలీసులు వెంటనే అప్రమత్తమై ముంబై పోలీసులకు ఈ సమాచారాన్ని అందజేశారు. ముంబైలోని జుహు, విలే-పార్లే, గమ్‌దేవి పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు వెంటనే అమితాబ్, ధర్మేంద్రల నివాసాల వద్ద తనిఖీలు చేశారు. అయితే అనుమానించదగిన వస్తువులేవీ కనిపించలేదు. ఈ ఆగంతకుడు మరో బెదిరింపు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఉగ్రవాద దాడి చేయడం కోసం 25 మంది సాయుధులు ముంబైలోని దాదర్‌కు చేరుకున్నారని చెప్పినట్లు సమాచారం. అమితాబ్‌కు ముంబైలో ఐదు విలాసవంతమైన బంగళాలున్నాయి. ధర్మేంద్రకు జుహూలో ఓ బంగళా ఉంది.

## కేజ్రీ టీమ్‌లోకి ఇద్దరు కొత్తవారు



ఢిల్లీ మద్యం పాలసీలో ఆరోపణలతో ఇద్దరు మంత్రులు మంగళవారం పదవులకు రాజీనామాలు సమర్పించిన నేపథ్యంలో వారి స్థానంలో మరో ఇద్దరిని మంత్రులుగా తీసుకోవాలని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఆప్ ఎమ్మెల్యేలు అతిషి, సౌరభ్ భరద్వాజ్‌ల పేర్లను మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ పంపినట్లు వర్గాలు బుధవారం పేర్కొన్నాయి. కోవిడ్-19 సంక్షోభం ద్వారా దేశ రాజధానిని నడిపించడంలో కీలకపాత్ర పోషించిన మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ రాజీనామా చేసిన తర్వాత జరిగిన పరిణామం ఇది. 2021-22కి సంబంధించి ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో అవకతవకలకు సంబంధించి ఆప్ సెకండ్ ఇన్ కమాండ్ సిసోడియాను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఆదివారం అరెస్టు చేసింది. ఆయన్ని ఐదురోజులు సిబిఐ కస్టడీకి సంబంధిత న్యాయమూర్తి పంపారు. దీనిపై ఆయన బెయిల్ కోరుతూ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన బెయిల్ కోసం హైకోర్టునే ఆశ్రయించవలిసిందిగా చెబుతూ బెయిల్ దరఖాస్తును సుప్రీంకోర్టు పక్కన పెట్టిన విషయం తెలిసిందే!

ప్రపంచం
చైతన్యరథం
https://www.telugudesam.org/



బలహీన అమెరికా చెడ్డ దేశాలకు నిధులు అందిస్తుంది. గత ఏడాదిలోనే పాకిస్థాన్, ఇరాక్, జింబాబ్వేకు వందల మిలియన్లు ఇచ్చింది. ఆదే దృఢమైన అమెరికా ప్రపంచ ఏటీఎంగా ఉండదు. అధ్యక్షురాలిగా నేను ఎన్నికైతే విదేశాంగ విధానంలో మార్పు తీసుకువస్తా - నిక్కీ హేలీ

# అడిలైడ్‌లో యువగళం సంఘీభావ సమావేశం



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల రోజుల్లో 400 కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆస్ట్రేలియా లోని అడిలైడ్ నగరం లో తెలుగుదేశం అభిమానులు, సానుభూతిపరులు సంఘీభావ సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవలే మరణించిన యువ హీరో తారకరత్నకు నివాళులు అర్పించారు. ఎంతో భవిష్యత్ ఉన్న తారకరత్న చిన్న వయసులోనే గుండెపోటు తో తిరిగిరాని లోకాలకు వెళ్లడం తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. తర్వాత జరిగిన సంఘీభవ సమావేశంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర కు వస్తున్న అపూర్వ స్పందన ను చూస్తుంటే ప్రజలు ఎన్ని కష్టాల్లో ఉన్నారో తమకు అర్ధం అవుతుంది అని ప్రజల్లో చైతన్యం తీసుకొని వస్తూ కార్యకర్తలు కు భరోసానిస్తూ భారీ పాదయాత్ర చేప్పట్టడం అభినందనీయం అని తెలియజేసారు. రాష్ట్రంలో అరాచక పాలన ను ప్రసినిస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర తో పాటు మీడియా వారిని ప్రతిపక్ష పార్టీలను, ప్రజలును వేదించడం దుర్మార్గమని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఎన్.ఆర్.ఐ టిడిపి అడిలైడ్ తెలియజేస్తున్నది.

## రష్యాకు చైనా ప్రాణాంతకాయుధాలు: పెంటగాన్

వాషింగ్టన్: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు ప్రాణాంతక ఆయుధాలు అందించే ఆలోచనలో చైనా ఉందనే సూచనలు కనిపిస్తున్నాయని పెంటగాన్ అనుమానాలు వ్యక్తంచేస్తోంది. మంగళవారం పెంటగాన్ ప్రతినిధి విలేకరులతో మాట్లాడారు. ఆ దిశలో చైనా ఆలోచిస్తున్న సంకేతాలున్నాయని. ఈ విషయంలో మరింత సమాచారం తెలియాల్సి ఉందని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ బ్రిగేడియర్ జనరల్ పాట్ రైడర్ అభిప్రాయపడ్డారు. చైనా అలా నిర్ణయం తీసుకుంటే నిరర్థకమైన నిర్ణయం కాగలదన్నారు.

## తైవాన్ ఎయిర్ డిఫెన్స్ జోన్లోకి 19 చైనా వైమానిక దళ విమానాలు

తైపీ: గత 24 గంటల్లో తమ వైమానిక రక్షణ జోన్‌లో 19 చైనా వైమానిక దళ విమానాలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది.
తైవాన్‌తో అమెరికా కూటమి కట్టడాన్ని హెచ్చరిస్తూ తైవాన్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. కొంతకాలంగా తైవాన్ తన భూభాగమేనని చైనా వాదిస్తున్న విషయం విదితమే. తమ కంటే అక్కడికి చైనా తీరం దగ్గరే అయినప్పటికీ చైనా యుద్ధ విమానాలు 19 జే-10 ఫైటర్లు ద్వీపం ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ నైరుతిదిక్కుగా వెళ్లాయని తైవాన్ ఆరోపించింది.
చైనా విమానాలు దూసుకెళ్లిన దిశలోకి తైవాన్ తన విమానాలను పంపించింది. కానీ, తైవాన్ జలసంధి మధ్యస్థ రేఖను విమానం అతిక్రమించలేదు.
అయితే గత ఆగస్టులో తైవాన్ సమీపంలో యుద్ధ క్రీడలను ప్రదర్శించినప్పటి నుంచి చైనా వైమానిక దళం దాదాపు ప్రతిరోజూ ఎగురుతోంది.
ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఎదురుకాలేదు గానీ తైవాన్ డిఫెన్స్ జోన్లో చైనా యుద్ధ విమానాలు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తైవాన్ ప్రభుత్వం చైనాతో పలుమార్లు చర్చలు జరిపింది.

# దుర్మార్గంగా వ్యవహరిస్తున్న ఐఎంఎఫ్: పాక్




ఇస్లామాబాద్: అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ దుర్వినియోగానికి పాల్పడిందని ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్ అధికారులు ఆరోపించారు. కాగా, తమకు రావలసిన పన్ను రాయితీలు చెల్లించవలసిందిగా విదేశీ పెట్టుబడిదారులు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. చర్చలకు ముందే ఐఎంఎఫ్ నాలుగుసార్లు తన సూచనలను మార్చుకుందని పాక్ అధికారులు తెలిపారు. అల్పాదాయ వర్గాలకు సాయం చేయాలని బైటకు చెబుతున్నప్పటికీ ఐఎంఎఫ్ తెచ్చిన డిమాండ్లు అందుకు భిన్నంగా ఉన్నాయంటున్నారు. తమ పట్ల ఐఎంఎఫ్ చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని వారు ధ్వజమెత్తుతున్నారు.
అయితే పాకిస్థాన్ విశ్వసనీయతలో లోటు కారణంగా కొన్ని దేశాలు పాక్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయనే అభిప్రాయం పాక్ అధికారుల్లో బలంగా వినిపిస్తోంది.
ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పాకిస్థాన్ 5 బిలియన్ డాలర్ల ఫైనాన్సింగ్ గ్యాప్‌ను అంచనా వేసింది. అయితే అన్ని కలుపుకుని ఫైనాన్సింగ్ గ్యాప్ 7 బిలియన్ డాలర్లుంటుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. జూన్ చివరి నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 3.1 బిలియన్ డాలర్ల నుండి 7 బిలియన్లకు పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గుడ్స్‌ను ఢీకొన్న పాసింజర్ : 29 మంది మృతి



లారిస్సా: గ్రీస్‌లో వందలాది మందితో వెళ్తున్న ప్యాసింజర్ రైలు బుధవారం తెల్లవారుజామున దేశంలోని ఉత్తర ప్రాంతంలో ఎదురుగా వస్తున్న సరుకు రవాణా రైలును ఢీకొట్టింది. 29 మంది మరణించారు. కనీసం 85 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గ్రీస్‌లోని లారిస్సా నగరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఏథెన్స్‌కు ఉత్తరాన 380 కిలోమీటర్లు (235 మైళ్లు) దూరంలో ఉన్న టెంపే సమీపంలో సరుకు రవాణా రైలును ప్యాసింజర్ రైలు మధ్య ఢీకొన్నది. ఫలితంగా పలు రైలు కార్లు పట్టాలు తప్పాయి. ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో రైల సొరంగాలు ఎక్కు ఉన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పాసింజర్ రైలుకు మంటలు అంటుకున్నాయి. గాయపడిన వారిలో కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ ధాటికి పలువురు ప్రయాణికులు రైలు బండి కిటికీల నుంచి కింద పడ్డారని ప్రాణాలతో బయటపడిన వారు తెలిపారు. ప్యాసింజర్ రైలు అదుపుతప్పి పట్టాల పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లడంతో తమను విడిపించుకునేందుకు ఇతరులు పోరాడారని వారు తెలిపారు.

## ఉక్రెయిన్ సరిహద్దుల్ని అప్రమత్తం చేయండి: పుతిన్

మాస్కో: ఉక్రెయిన్ నుంచి రష్యాకు డ్రోన్ల దాడి పెరగడంతో ఉక్రెయిన్-రష్యా సరిహద్దును మరింత కట్టుదిట్టం చేయాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ప్రారంభించి ఏడాదిలో ఉక్రెయిన్‌తో పోల్చితే రష్యాకు జరిగిన నష్టం తక్కువే అయినప్పటికీ యుద్ధం అన్ని రకాలుగా పుతిన్‌ను కలవరంతో పాటు చికాకు పెట్టిస్తోంది. ఉక్రెయిన్ చేస్తున్న డ్రోన్ల దాడులకు రష్యాలో ప్రాణనష్టం లేకపోయినా కొత్త సవాలును సృష్టిస్తున్నాయి. రష్యా రాజధాని మాస్కోకు ఆగ్నేయంగా 100కిమీ (60 మైళ్లు) దూరంలో మంగళవారం ఒక డ్రోన్ కూలిపోగా, దక్షిణ రష్యాలో మరో రెండు నేలకూలినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. డ్రోన్ దాడులకు ప్రతిస్పందనగా అధికారులు ఉత్తర నగరమైన సెయింట్ పీటర్స్‌బర్గ్‌పై గగనతలాన్ని మూసివేశారు. మిన్స్క్ ఎయిర్‌ఫీల్డ్ సమీపంలో రష్యన్ విమానం ధ్వంసమైంది. ఉక్రెయిన్‌లోని దొనేత్సక్ బురద మధ్య బఖ్‌ముత్‌ను చుట్టుముట్టేందుకు రష్యా ప్రయత్నిస్తోంది.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆటోమేషన్, రోబోటిక్స్‌పైన పట్టు సాధిస్తే భవిష్యత్తు వారిదే. రోబోటిక్స్ ఇంజినీరింగ్ ప్రపంచంలోనే హైఎండ్ జాబ్‌గా ఉండబోతుంది. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లే యువతకు చక్కటి ఉద్యోగ అవకాశాలుంటాయి.



హెల్ప్ డెస్క్

## డ్రయర్లు వాడితే కొత్త సమస్యలు వచ్చినట్టే.. జాగ్రత్త..



కాలేజ్‌కు వెళ్లే అమ్మాయిలు లేదా ఆఫీసుకు వెళ్లే మహిళలు స్టైల్‌గా కనిపించడానికో లేక సమయాభావం వల్లనో జుట్టు త్వరగా ఆరాలని డ్రయర్లు వాడుతారు. అయితే వీటివల్ల అప్పటికప్పుడు జుట్టు ఆరిపోయి సమస్య పరిష్కారం అయిపోయినా అవి కొత్త సమస్యలు తెచ్చిపెడతాయి. అలాంటి ఉత్పత్తుల ద్వారా విడుదలయ్యే వేడి జుట్టుని మరింత బలహీనపరుస్తుంది. ఇక, తల దువ్వేటప్పుడు వెంట్రుకలు సగంలో తెగిపోవడం లేదా మొత్తానికి పూడిపోవడం జరుగుతుంది. కాబట్టి డ్రయర్లు, కర్లర్స్, స్ట్రెయిటనర్స్ మొదలైన ఉత్పత్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

## పెప్లమ్ టాప్స్‌తో రెట్టింపు అందం

మనలో చాలామందికి మార్కెట్లో వచ్చిన కొత్తరకం దుస్తుల్ని కొనేయడం అలవాటు. అవి తమకు నప్పుతాయా లేదా అని చూడకుండా కొనుగోలు చేస్తుంటారు. నిజానికి అన్నీ అందరికీ నప్పవు. కానీ పెప్లమ్ దుస్తులు మాత్రం ఇందుకు మినహాయింపు. ఇవి కాలేజ్ పిల్లల నుంచి ఉద్యోగినుల వరకూ అందరికీ బాగుంటాయి. సన్నటి మెరుపు తీగలకీ, బొద్దుగా ఉండే ముద్దు గుమ్మలకీ కూడా భేషుగ్గా ఉంటాయి. అటు గ్లామరస్‌గా, ఇటు ప్రొఫెషనల్‌గా కనిపించాలంటే పెప్లమ్ టాప్స్ ఉత్తమ ఎంపిక అంటున్నారు కాస్ట్యూమ్ డిజైనర్లు. మన అభిరుచికి నచ్చే రకం ఎంచుకుని ప్రశంసలు కొట్టేయడమే తరువాయి. ఇవి ట్యాపర్డ్ ప్యాంట్లు, స్కిన్నీ జీన్స్, నేరో పెన్సిల్ స్కర్టుల మీదకు మరింత అందంగా కనిపిస్తాయి.



# చదువు

సీఐఎస్ఎఫ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ : http://www.cisfrectt.in/లో చేసుకోవచ్చు.



## చదివింది గుర్తు రావాలంటే..

చదివింది త్వరగా గుర్తుకు రావాలంటే కొన్ని మెథడ్స్‌ను ఫాలో కావాలంటున్నారు నిపుణులు. స్లిప్ టెస్టులు, ఎస్సేలు, ప్రాజెక్టులు, క్విజ్‌లు.... ఒక్కటా రెండా కాలేజ్‌లో ఉండే ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఇన్ని చేసినా ఎగ్జామ్‌లో ఒక్కటీ త్వరగా గుర్తుకు రావు. కారణం సరియైన పద్ధతిలో చదవకపోవడమే. ఇన్‌ఫర్మేషన్‌ను రీకాల్ చేసుకోవడానికి అంటే.. మెమొరీని రీకాల్ చేయడానికి ఫ్లాష్‌కార్డులు డిజైన్ చేయబడ్డాయి. ఈ ఫ్లాష్‌కార్డులో ఒకవైపు ప్రశ్న, మరొకవైపు సమాధానం రాసుకోవచ్చు. పరీక్షకు ముందు రివైజ్ చేయడం వల్ల ఫలితం ఉండదని అనుకుంటారు. కానీ అది సరికాదు. ప్రతిరోజు కొంత సమాచారాన్ని రివైజ్ చేసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. చదవడం కన్నా చూడటం వల్ల ఎక్కువగా గుర్తుండిపోతుంది. క్లాస్ తరువాత నోట్స్‌ను నీట్‌గా రాసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది.

హెల్ప్ డెస్క్

## ఈపీఎఫ్‌వోలో 557 ఉద్యోగాలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఏపీఎఫ్‌సీ 577 పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దరఖాస్తులు కోరుతోంది. అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ. ఈవో/ ఏవో పోస్టులకు 30 ఏళ్లు, ఏపీఎఫ్‌సీ పోస్టులకు 35 ఏళ్లు మించకూడదు.రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక. దరఖాస్తు రుసుము: రూ.25 (మహిళలు/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు). తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, అనంతపురం, హైదరాబాద్. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17-03-2023., వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



సమంత ప్రస్తుతం బాలీవుడ్‌లో 'సిటాడెల్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది. ఈ సినిమాలో పోరాట ఘట్టాలకు అధిక ప్రాధాన్యత ఉంది. వీటి రూపకల్పనలో పాల్గొంటున్న సమంత గాయపడింది. ఆమె చేతికి అయిన గాయాలను చూపుతూ ఓ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది.



2

ఇండియన్-2లో లేను పాకిస్తాన్-3లో లేను అంటూ బ్రహ్మానందం జిఫ్‌ను ఆడ్ చేసి ఓ ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.



### గుడ్‌న్యూస్ చెప్పనున్న తమన్నా.. పెళ్లి గురించేనా?

గతకొన్ని రోజులుగా నటి తమన్నా, విజయ్ వర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ ముద్దుపెట్టుకున్న వీడియో ఓ సంచలనమే రేపింది. వీడియోలో ఉన్నది వాళ్లేనా అనే దానిపై వీరిద్దరూ స్పందించలేదు. దాంతో వీళ్ల రిలేషన్‌పై వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరింది. అంతేకాకుండా వీరిద్దరూ పలు పార్టీలకు కలిసి వెళ్లినట్లు మీడియా కంట కూడా పడ్డారు. దాంతో వీళ్ల పెళ్లి త్వరలోనే జరుగుతున్నట్లు బాలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తాజాగా విజయ్‌వర్మ, సోనాక్షీ సిన్హా నటించిన 'దాహద్' సినిమా బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించబడింది. దీనికి సంబంధించిన పలు ఫోటోలను విజయ్ తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తమన్నా వాటిని తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ దాహద్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపింది.



### ఆస్కార్ వేదికపై నాటు నాటు సాంగ్ లైవ్ ప్రదర్శన

గత రెండు, మూడు రోజులుగా ఆస్కార్ వేదికపై 'నాటు నాటు' పాట లైవ్ ప్రదర్శన ఉండబోతున్నట్లు సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఆస్కార్ అకాడమి నిర్వాహకులు ట్వీట్ చేశారు. మార్చి 12న జరిగే ఆస్కార్ వేడుకలో సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ ఈ పాటకు లైవ్ పర్‌ఫార్మెన్స్ ఇస్తారని అకాడమి వెల్లడించింది. దీంతో తెలుగు సినీ ప్రేక్షకులు ఖుషీ అవుతున్నారు. ఆస్కార్ వంటి గొప్ప వేదికపై మనవాళ్లు లైఫ్ ప్రదర్శన ఇస్తున్నారంటే తెలుగు వారందరికీ గర్వకారణం. ఇక దీనిపై రాహుల్ సిప్లిగంజ్ ఆనందం వ్యక్తం చేశాడు. 'ఇది తన జీవితంలో మర్చిపోలేని సందర్భం అని, ఆ క్షణాల కోసం ఆతృతతో ఎదురుచూస్తున్నానని' ట్వీట్ చేశాడు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 4వ టెస్ట్ మ్యాచ్ మార్చి 9వ తేదీ నుంచి జరగనుంది.



### బుమ్రా రాకకు మరో ఆరునెలలు

గత ఏడాది కాలంలో ఈ గాయంతో కొన్ని రోజులు మాత్రమే క్రికెట్ ఆడిన అతను.. అయిదు నెలలుగా మైదానానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. బుమ్రా పూర్తిగా కోలుకోవడానికి ఇంకో ఆరు నెలలు పడుతుందని బీసీసీఐ అధికారి మీడియాకు వెల్లడించారు. "బుమ్రా ఐపీఎల్‌కు దూరమయ్యాడు. శస్త్రచికిత్స చేయించుకోమని డాక్టర్లు సూచించారు. అతడి పునరాగమనానికి కనీసం ఆరు నెలలు పడుతుంది. అప్పటికైనా అతను కచ్చితంగా తిరిగి ఆటలోకి వస్తాడని చెప్పలేం. వన్డే ప్రపంచకప్ ఆడాలన్న లక్ష్యంతో అతనున్నాడు. అని ఆ అధికారి పేర్కొన్నారు.

**నేటి మ్యాచ్‌లు**

యూఏఈ x నేపాల్
(ఉ.11.30 నుంచి)

# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా తొలి రెండు టెస్టుల్లో సంపూర్ణ ఆధిపత్యం కనబరిచిన టీమిండియా మూడో టెస్టులో తడబడింది. ఇండోర్ వేదికగా బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌటైంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా మూడో టెస్టులో ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయింది. పరుగులు చేయడంలో టీమిండియా ఆటగాళ్లు మొత్తం విఫలమయ్యారు. ఆసీస్ స్పిన్నర్ల ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయి క్రీజుకు చేరారు. విరాట్ కోహ్లి (22), శుభ్‌మన్ గిల్ (21), ఉమేశ్ యాదవ్ (17 ) శ్రీకర్ భరత్ (17), అక్షర్ పటేల్ (12), రోహిత్ శర్మ (12) దారుణంగా విఫలమయ్యారు. మిగిలిన ప్లేయర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఫలితంగా 109 పరుగులకే టీమిండియా ఆలౌటైంది. కోహ్లి తనకు ప్రత్యేకమైన ఈ టెస్టులో నిరాశపర్చాడు. కోహ్లీకి ఇది స్వదేశంలో ఆడుతున్న 200వ అంతర్జాతీయ మ్యాచ్. అయితే ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్పిన్నర్ల దెబ్బకు టీమ్‌ఇండియా కుదేలైంది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే వరుసగా వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇక కోహ్లి(22) కూడా నిరాశపరిచాడు. మర్ఫీ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఇక సుదీర్ఘ ఫార్మాట్‌లో విరాట్ భారీ స్కోరు చేసి చాలా కాలమైంది. 2020 నుంచి అతడు ఈ ఫార్మాట్‌లో సెంచరీ నమోదు చేయలేదు. 2020లో మూడు టెస్టులు ఆడితే మొత్తం 116 పరుగులు చేశాడు. ఇక 2021లో 11 మ్యాచ్‌ల్లో 536 పరుగులు, గత ఏడాది ఆరు మ్యాచుల్లో 265 పరుగులు చేశాడు.





# ఉద్యమంగా ఇంటింటికీ తెలుగుదేశం

- వాడవాడలా టిడిపి జండా ఎగరాలి
- అన్ని నియోజకవర్గాల్లో ఒకేసారి కార్యక్రమం
- సభ్యత్వాలు ముమ్మరం చేయాలి
- ముఖ్యనేతలతో టిటిడిపి అధ్యక్షుడు కాసాని టెలీకాన్ఫరెన్స్

తెలంగాణ అంతటా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్నివచ్చే పది రోజుల పాటు ఉద్యమస్థాయిలో విజయవంతం చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి తిరిగి వారి ఆశీర్వాదం పొందాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుండి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం కార్యకమం కొనసాగింపుపై కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ నేతలతో మాట్లాడుతూ ఇంటింటికీ తెలగుదేశం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలన్నారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమాన్ని ప్రారంభించారా? లేదా అని నాయకులను ఆరా తీశారు. మంగళవారం ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బుధవారం మహబూబ్‌నగర్ , మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, చేవెళ్ల, కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్నిమొదలు పెట్టారని అన్నారు. కుత్బుల్లాపూర్, ఖమ్మం, సత్తుపల్లి, మధిర, వైరా, పినపాక, వికారాబాద్, షాద్‌నగర్, కరీంనగర్ కార్పోరేషన్, ఆర్మూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాలో పార్టీ నాయకులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా వెంటనే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలో ఒకేదఫాలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభంచాలని పార్టీ నేతలకు జ్ఞానేశ్వర్ సూచించారు. ఒక నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని మండలాలు, మున్సిపల్ డివిజన్లు, మున్సిపల్ వార్డులలో ఒకేసారి కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు. ఇందులో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనేలా పార్లమెంటు అబ్జర్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపెల్లి పట్టణం లోని 7,8, 9,10,11, వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినెటర్ కళ్యాడపు ఆగయ్య, ఉమ్మెంతుల గోపాల్ రెడ్డి, భోగ సీతయ్య, ఎదులాపురం లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



మధిర టౌన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న కూరపాటి వెంకటేశ్వర్లు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మండల కోఆర్డినేటర్లు



అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలంలోని మద్దిమడుగు గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ టి. మోపతయ్య బొడ్డు రాజయ్య , అకాశన్న, వెంకటరమణ, మన్య విష్ణు, అనిరుద్ రెడ్డి, సత్యనారాయణ,ఇస్మాయిల్, మునీర్, పాండు, శివ, పరమేశ్వర్, వెంకటయ్య ఆంజనేయులు, మంది శీను, భరపట్టి ఆంజనేయులు, రమేష్ , లింగయ్య, శివ, నారాయణ టైలర్, బాలయ్య, వెంకటమ్మ, బాలమ్మ, శ్రీకృష్ణ, నిరంజన్, దర్గయ్య, శీను, అర్జున్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 16, 17, 18,19 వ డివిజన్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కిట్లను కాసాని వీరేష్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆ డివిజన్ ప్రెసిడెంట్ లకు అందజేత. ఈ కార్యక్రమంలో నందిగామ సత్యనారాయణ, దూసకంటే వెంకటేష్, వారణాసి రాము, ఉపేంద్ర,వి శ్రీనివాసరావు, ఎం హరినాద్ బాబు, సుమన్ సాగి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పార్లమెంటు పరిధిలోని వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల కేంద్రం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు రైతు మాజీ జిల్లా అధ్యక్షుడు రోకటి రంగారావు వెంకట్ నారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు చలమల గోవిందు బాబు తదితరులు కరపత్రం పంపిణీ చేశారు.



# "వెదిరె శాపం" తగుల్తుంది

**- బక్కని నర్సింహులు హెచ్చరిక**



భూదాన్ భూములను బడుగులకు దూరం చేస్తే, బలహీన వర్గాల ఉసురే కాదు "వెదిరె శాపం" కూడా తగుల్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం సందర్భంగా బుధవారం షాద్ నగర్ మండలం రసమల్లగూడలో పర్యటించారు.

ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, తెలంగాణలో భూమిల్లేని పేదలకు అచార్య వినోభా భావె భూదానోద్యమం ద్వారా దక్కిన భూములు కూడా కబ్జాదారుల ఆక్రమణల పాలు కావడంపై ఆవేదన చెందారు. రంగారెడ్డి జిల్లా యాచారం కేంద్రంగా భూకబ్జాలు, ఆక్రమణాలు పేట్రేగిపోతున్నా ప్రభుత్వం చోద్యం చూడటాన్ని ఖండించారు. పేదలకు దానమిచ్చిన వందలాది ఎకరాల భూములనే మళ్లీ ప్రభుత్వానికి దఖలుపరిచి కబ్జాదారులు రూ 40 కోట్లు కొల్లగొట్టడం పాలకుల చేతగానితనంగా ధ్వజమెత్తారు. 1946-51మధ్య సాయుధ పోరాటం అనంతరం వినోభా భావె పాదయాత్ర చేస్తూ భువనగిరి జిల్లా పోచంపల్లి సందర్శన సందర్భంగా, భూదానోద్యమానికి పిలుపివ్వగా, వెదిరె రామచంద్రారెడ్డి 100ఎకరాల భూమి దానంగా ఇచ్చిన విషయం గుర్తుచేశారు.

2నెలల్లో 10వేల ఎకరాలను సేకరించిన వినోభా భావె, భూదాన యజ్ఞసమితిని, కోదండరామి రెడ్డి, సంగం లక్ష్మీబాయమ్మ తదితరులు సభ్యులుగా, ఉమ్మింత్యాల కేశవరావు కార్యదర్శిగా ఏర్పాటుచేసి, ఈ ప్రాంతంలో భూముల్లేని పేదలకు 3ఎకరాల మాగాణి, 5ఎకరాల మెట్ట చొప్పున పంపిణీ చేశారని ప్రస్తావించారు. ఎంతో ఉదాత్త ఆశయంతో నెలకొల్పిన భూదాన్ బోర్డును ప్రస్తుత పాలకులు రద్దుచేసి ప్రత్యామ్నాయం లేకుండా ఆ భూములు అన్యాక్రాంతం అయ్యేలా చేయడంపై ధ్వజమెత్తారు. బడుగులకు భూములను దూరం చేస్తే ఆ పాపం ఎవరినీ వదిలిపెట్టదని, వాళ్లను వెంటాడి తరిమికొడుతుందని అన్నారు. తెలంగాణలోని పాఠశాలలు, కాలేజీలు, గురుకులాలు, హాస్టళ్లు, ఆస్పత్రులు, తాగునీటి ట్యాంకులు, రోడ్లు, భవనాలు, ప్రాజెక్టులు, పార్కులు, చెరువులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. వెనుకబడిన ప్రాంతంలో అభివృద్ధి-సంక్షేమాన్ని పరుగులు తీయించిన క్రెడిట్ ఎన్టీఆర్, చంద్రబాబులకే దక్కుతుందన్నారు. తెలంగాణను సర్వతోముఖంగా అభివృద్ధి చేసిన తెలుగుదేశం పార్టీకి అన్నివర్గాల ప్రజలు అండగా ఉండాలని బక్కని నర్సింహులు విజ్ఞప్తి చేశారు.